# అర్జీల పరిష్కారంలో.. నాణ్యత పెంచాలి

**: పీజీఆర్ఎస్ అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ : జిల్లా కలెక్టర్**

**కర్నూలు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**



అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ – పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలు, పరిష్కారాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న శాఖల ఆడిట్ ప్రక్రియలను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గాల స్పెషల్ ఆఫీసర్లు మండలాల్లో నిరంతరంగా పర్యవేక్షణ చేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐవీఆర్ఎస్ ద్వారా సేకరిస్తున్న ఫీడ్‌బ్యాక్ పాజిటివ్‌గా ఉండేలా చర్యలు చేపట్టి, ఫిర్యాదులు వచ్చిన చోట వెంటనే తనిఖీలు నిర్వహించి పరిస్థితిని సరిదిద్దాలని ఆదేశించారు. ప్రజల ఆదాయం పెంపొందించే దిశగా వ్యవసాయం, అనుబంధ రంగాలు మరియు ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేసే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఆయా శాఖలకు చెందిన మండల స్థాయి అధికారుల పనితీరును పరిశీలించి గ్రేడింగ్ ఇవ్వాలని, అర్జీల పరిష్కార స్థితి, క్షేత్రస్థాయి తనిఖీలు, ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ తదితర అంశాలను గ్రేడింగ్‌లో పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని సునయన ఆడిటోరియంలో వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్వో జిల్లా అధికారులు నివాళులు అర్పించారు.


# కర్నూలు | నంద్యాల వార్త

16 డిసెంబర్ 2025 మంగళవారం పేజీలు 4


# అగ్ని ప్రమాదాల.. ఇన్సూరెన్స్ మాయలా..!?

- ఆదోని అగ్ని ప్రమాదాలపై అనుమానాలు..!
- పత్తి మిల్లులో షార్ట్ సర్క్యూటా..
- వెల్డింగ్ చేస్తుండగా మానవ తప్పిదమా..
- సరైన విచారణతో నిజాలు నెగ్గు తేలేనా..



**కోట్ల రూపాయల వ్యాపారాలు.. కలిసిసొస్తే కోట్లల్లో లాభాలు.. అదే తిరగబడితే కోట్లల్లో నష్టాలు.. ఆ నష్టాలను పూడ్చుకోవాలంటే ఎన్నో అడ్డదారులు.. అందులో ఇన్సూరెన్స్ మాయాజాలం ఒకటి. తాజాగా ఆదోని పట్టణంలో జరిగిన అగ్ని ప్రమాదాలపై ఇలాంటి అనుమానాలు వినిపిస్తున్నాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమని చెబుతుండగా.. కాదు వెల్డింగ్ పనులలో జరిగిన మానవ తప్పిదమేనని మరో వాదన వినిపిస్తోంది. అయితే ఇందులో నిజానిజాలు నిగ్గు తేలే వరకు ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వినిపిస్తూనే ఉంటాయి. మరి విచారణ సంస్థలు విచారణలో నిజాలు నిగ్గు తేలుతాయా..**

**ఆదోని క్రైం డిసెంబర్ 15 ప్రభాతవార్త :**
పరిశ్రమలకు రెండవ ముంబై గా పేరుగాంచిన ఆదోని పట్టణంలో కాటన్ ఫ్యాక్టరీలు, దాదాపు 50 దాక చిరు పరిశ్రమలు ఉన్నాయి. ఆంధ్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడంతో పొరుగు రాష్ట్రాలు కర్ణాటక తెలంగాణ నుంచి కూడా పత్తి దిగుబడులను విక్రయం కోసం అధిక సంఖ్యలో రైతులు వస్తుంటారు. ఆదోని పట్టణ సరిహద్దుల్లో పత్తి ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగిన సంఘటన మరువకముందే మరో జిన్నింగ్ ఫ్యాక్టరీలో విద్యుత్ సర్క్యూట్ జరిగి కోట్లలో పరిశ్రమ యజమానులకు ఆస్తి నష్టం వాటిల్లింది..? సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసే జిన్నింగ్ ఫ్యాక్టరీలో విద్యుత్ సర్క్యూట్ జరగడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విద్యుత్ సర్క్యూట్ పై విద్యుత్ అధికారులు సరఫరా అందించడంలో లోపం జరిగిందా..? లేక పరిశ్రమలలో సరఫరా అందించు కోవడంలో లోపం జరిగిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెల్డింగ్ వర్క్ జరగడంతో నిప్పు రవ్వలు ఏగిరి పడటంతో భారీ నష్టం వాటిల్లింది. దాన్ని కప్పిపుచ్చేందుకు విద్యుత్ షాక్ సర్క్యూట్ జరిగినట్లు కథకు తెరలేపి అధికారులు నాయకులను నమ్మించే ప్రయత్నం నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఆదోని నియోజకవర్గం లో పది జిన్నింగ్ ఫ్యాక్టర్ల ద్వారా సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 30 నుంచి డిసెంబర్ 14 వరకు పత్తి విక్రయం దాదాపు రెండు లక్షల 36వేల 400 క్వింటాల పత్తి కొనుగోలు జరిగింది. ఈ ప్రమాదం ఏలా జరిగిందో పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఫైర్ సెఫ్టీ ఏలా వుంది. పొగవెలువడగానే వడుతునే అలారం స్ప్రింక్లర్ ఏందుకు ఓపెన్ కాలేదు. పలు కోణాల్లో విచారణ జరిపి...

• వివరాలు 2లో

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు.. వ్యతిరేకంగా సంతకాల ఉద్యమం..!

**కర్నూలు జిల్లా నుంచి 4,21,217 సంతకాలు సేకరణ**
**ఎస్టీబీసీ నుంచి రాజ్ విహార్ సెంటర్ వరకు 5,000 మందితో భారీ ర్యాలీ**

**కర్నూలు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**
ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగంగా కర్నూలు జిల్లా నుంచి సేకరించిన సంతకాలను జిల్లా నాయకులు కేంద్ర వైసీపీ కార్యాలయానికి పంపించారు. ఈ సందర్భంగా ఎస్టీ బీసీ సెంటర్ నుంచి రాజ్ విహార్ సెంటర్ వరకు సుమారు 5,000 మంది పాల్గొన్న భారీ ర్యాలీ నిర్వహించారు. సంతకాలు సేకరించిన పత్రాలతో కూడిన వాహనాన్ని జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఎస్.వి. మోహన్ రెడ్డి జెండా ఊపి కేంద్ర కార్యాలయానికి పంపించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 4,21,217మంది సంతకాలు సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జులు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ఇప్పటికే కోటి మందికి పైగా ప్రజలు సంతకాల ద్వారా తమ నిరసన వ్యక్తం చేశారని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఈ నిర్ణయంపై వెనక్కి తగ్గకపోతే ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సేకరించిన మొత్తం సంతకాలను ఈ నెల 18న వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గవర్నర్‌కు సమర్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి. విజయ మనోహరి, మంత్రా లయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, ఎమ్మెల్సీ మధుసూదన్, మేయర్ రామయ్య, మాజీ చైర్మన్ కోట్ల హర్ష, పార్లమెంట్ ఇన్‌చార్జి బుట్ట రేణుక, ఎమ్మిగనూరు ఇన్‌చార్జి రాజీవ్ రెడ్డి, కోడుమూరు ఇన్‌చార్జి సతీష్, పత్తికొండ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర, జిల్లా, నియో జకవర్గ, డివిజన్, మండల, గ్రామ స్థాయి నాయకులు, డివిజన్ కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, సోషల్ మీడియా నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.





## రీఓపెన్ అయిన దరఖాస్తులపై.. ప్రత్యేక దృష్టి పెట్టండి



**నంద్యాల, డిశంబరు 15, ప్రభాతవార్తప్రతినిధి**
రీ ఓపన్ అయిన దరఖాస్తులు ప్రజా సమస్యలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని జిల్లా కల్కెర్టు రాజకుమారి అదేశించారు. సోమవారము పిజీఆర్‌యస్ హాలుల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమములో జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజల నుంచి అమె నేరుగా అర్జిలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జేసి కార్తిక్ డిఆర్ఓ రాంనాయక్ డిప్యుట కలెక్టర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతా దరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించి సమయపాలనతో పరిస్కారించాలని సూచించారు. ముఖ్యంగా రీ ఓపన్ అయిన 525 దరఖాస్తులను అత్యంత ప్రాదాన్యతతోపరిశీలించి వెంటనే క్లియర్ చేయాలని సందిందిత అర్దిఓ, తహశీలుదారను అదేశించారు. ఇంకా చూసుకోని 76 దరఖాస్తులు ఉన్నాయని వాటిని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అదికారులకు స్పష్మటు చేశారు. ప్రభుత్వం ఏర్పాటైన ప్పటి నుండిఇప్పటి వరకు స్వీకరించిన 47805 దరఖాస్తులలో 41422దరఖాస్తులను పరిష్కరించినట్లు కలెక్టరు చెప్పారు. బియాండ్ ఎస్ఎల్ఎలో ఉన్న దరఖాస్తులతో పాటు విఐపి గ్రీవెన్సులను కూడా అత్యతం ప్రాదాన్యతతో పరిష్కరించాలని అదేశించారు. అలాగే పెండింగులో ఉన్న అడిట్ కేసులపై ప్రత్యేక దృష్టిసారించి వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. అకౌంట్స్ స్పేస్‌కు సంబదించి ఇప్పటివరకు 7లక్షల డాక్యు మెంటులమఅప్లోడ్ చేయగా ఇంకా రెండు లక్షల డాక్యుమెంట్లు అప్లోడ్‌చేయాల్సి ఉందని చెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత సమర్దవంముగా అముల చేయాలని డ్రోన్ ద్వారా ప్లైచేసిన వ్యవదిని తప్పనిసరిగా డ్రోన్ మార్ట్‌లో అప్లోడ్ చేయాలని కలెక్టరు అదేశించారు.

## ఐడిఈడిపీ నూతనసభ్యుల నియామకం

**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ ఐ టి డి పి కర్నూలు నియోజకవర్గ సభ్యుల నియామకం తెలుగుదేశం పార్టీ అధికారిక సోషల్ మీడియా విభాగమైన ఐటీడీపీ ( ఐ టి డి పి) కర్నూలు నియోజకవర్గానికి నూతన కమిటీని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి శ్రీ టీజీ. భరత్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కర్నూలు నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడిగా వేముల కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆనంద్ నియమించడంతో పాటు, నియోజకవర్గ కమిటీ సభ్యులుగా రాంప్రతాప్, శేఖర్ యాదవ్, మనోజ్ వీరేష్ నియమించారు. రాష్ట్ర మంత్రి టీజీ. భరత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి, గజమాలవేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు గట్టు తిలక్ పాటు, నూతనంగా నియమితులైన ఐటీడీపీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.. కదం తొక్కిన ప్రజలు.. నాయకులు

**- వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ**
**- జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి**



**నంద్యాల, డిసెంబరు 15, ప్రభాతవార్త, ప్రతినిధిః**
ప్రభుత ్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన కోటీ సంతకాల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసిన కోటీ సంతకాల ప్రతులను అమరావతికి తరలించే వాహనాలను వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎసా ్రర్‌సీపీ నేతలు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ పార్టీ పరిశీల కురాలు కల్పలతారెడ్డి, వైఎసా ్రర్‌సీపీ నందికొట్కూరు ఇంచార్జీ దారా సుధీర్, వైఎస్సార్‌సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర ్భంగా నంద్యాల వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీగా నిర్వ హించిన ర్యాలీలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేయడం దుర్మార్గమైన చర్యగా వర్ణించారు. కూటమి ప్రభుత్వం దగా ప్రభుత్వంగా మారిందన్నారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు లేవు, ఇన్‌ఫుట్ సబ్సిడి ఇవ్వకుండా రైతులను నట్టెట ముంచిందన్నారు.

## ప్రజా ఫిర్యాదులపై.. చట్టబద్ధ విచారణ

**: పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 108 ఫిర్యాదులు**

**కర్నూలు,డిసెంబర్ 15, ప్రభాతవార్త :**
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి ఫిర్యాదుపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ స్పష్టం చేశారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 108 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వేగవంతంగా పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ఫిర్యాదు లన్నింటిపైనా చట్టబద్ధంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్య లను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐలు శివశంకర్, రామకృష్ణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.



# నీతి..నిజాయితీకి.. పాతర..!

- అడ్డొస్తున్నఅధికారులపై అనుచరులతో వేధింపులు..
- అక్రమ కేసులు బనాయించడానికి కుట్రలు..
- నియంత్రించకపోతే అధికార పార్టీకి చెడ్డపేరు వచ్చే ప్రమాదం..
- స్థానిక ఎంఎల్ఏకి కూడా తలనొప్పిగా.. మారిన వైనం..



**కర్నూల్ జిల్లా వెల్దుర్తి మండల అధికార పార్టీ నాయకుడు, ఒక మాజీ ఎంపీపీ ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ప్రభుత్వ కార్యలయం ఏదైనా సరే ఆ నాయకుడు చెప్పినట్లు నడుచుకోవాల్సిందే. లేదంటే శంకరగిరి మాన్యాలు పట్టిస్తానని అధికారులకు హెచ్చరికలు జారీ చేస్తాడు.. ఆ మాజీ ఎంపీపీ ఒక చోటా గ్యాంగ్ ను ఏర్పాటు చేసుకుని అక్రమాలకు తెర లేపాడు. వెల్దుర్తి శివారులో ఉన్న మహాత్మా జ్యోతీరావు పూలే బాలికల పాఠశాల పై వీరి కన్ను పడింది. ఆయన అనుచరుడిని అడ్డుపెట్టుకుని వివిధ అక్రమాలకు ఉసిగొలుపుతూ పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బందిపై బెదిరింపులకు దిగుతున్నారు. వీరితో విసిగి వేశారిన, ప్రిన్సిపాల్ , ఆ నాయకుని చోటా గ్యాంగ్ పై,విధులకు అడ్డు వస్తున్నారని కలెక్టర్టుకు, ఎస్పీకి సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు.**

**కర్నూలు ప్రతినిధి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**
ఆ పాఠశాలలో గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో 72 మంది పాల్గొనగా అందులో 71 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 69 మంది ప్రథమ స్థానం, ఇద్దరు తృతీయ స్థానంలో ఉత్తీర్ణులు అయ్యారు. ఇందులో 45 మంది విద్యార్తినులకు 500 పై చిలుకు మార్కులు సాధించారు. బీసీ వెల్ఫేర్ 107 స్కూల్లల్లో, వెల్దుర్తి ఎంజెపి బీసీ డబ్ల్యూ బాలి కల పాఠశాలలో, 593 మార్కులతో మహేశ్వరి రాష్ట్ర ప్రథమ స్థానం, 592 మార్కులతో, హాసిని రాష్ట్ర ద్వితీయ స్థానం సాధించారు. ఇలాంటి ఉత్తీర్ణత సాధించడానికి అక్కడ పని చేస్తున్న ప్రిన్సిపల్, సిబ్బంది కృషి కారణమని తెలుస్తోంది. విద్యార్థులకు ఏలోటు రాకుండా సొంత బిడ్డల చూసుకుంటూ విద్యను అందిస్తున్న ప్రిన్సిపల్ షబానా బేగంపై చోట నాయుల వేధింపులు మొదలయ్యాయి. మాజీ ఎంపీపీ మాట వినడంలేదని ప్రిన్సిపాల్ని బదిలీ చేయించారు. ఇటీవల కాలంలో బీ సీ సంక్షేమ శాఖ మంత్రి సవిత జిల్లా పర్యటనలో భాగంగా పాఠశాలను సందర్శించింది. ఇలాంటి స్కూల్ రాష్ట్రంలో మరెక్కడా లేదనే రీతిలో ఫలితాలు సాధించిందని అక్కడున్న సిబ్బందిని అభినందించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ షబానా బేగం కర్తవ్య దీక్షనని కొనియాడింది. విషయం తెలుసుకున్న మంత్రి ప్రిన్సిపల్ని తిరిగి అదే పాఠశాలకు బదిలీ చేయించారు. దీంతో రెచ్చిపోయిన మండల స్థాయి నాయకులు, అనుచరులు ప్రిన్సిపల్, సిబ్బందిని మరల వారి వేదింపులు చేయడం మొదలు పెట్టారు. ఆదిపత్యం చలాయిస్తూ వారి ఆగడాలు ప్రతి ప్రభుత్వ కార్యాలయాల పై అడ్డు అదుపు లేకుండా పోతుంది. స్థానికంగా ప్రతిఒక్క పనులలో తన ఆధిపత్యాన్ని చలాయిస్తు, తన మాట వినకపోతే బెదిరింపులకు పాల్పడటంతోపాటు అక్రమ కేసులు బనాయించడానికి కూడ వెకాడటంలేదని విమర్శలు వినిపిస్తు న్నాయి. స్థానిక జ్యోతీరావు పూలే బాలికల పాఠశాలలో తన అధికారం చలాయించాడానికి పూనుకున్నాడు. ఆ స్కూల్లో గెస్టు టీచర్లను తొలగించి వారికి సంబంధించిన వారిని ఆ స్థానంలో తీసుకోవాలని ఆదేశిస్తున్నాడు. ప్రిన్సిపాల్ పైన పరోక్షంగా ఎస్సీ, ఎస్టీ కేసులు బనాయిస్తున్నారు. ప్రిన్సిపల్ బదిలీ సమయంలో హిందీ ఉపాధ్యాయురాలిని రూ.3లక్షలకు పోస్టును అమ్ముకున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నవి. అదేవిధంగా మిగతా నాన్ టీచింగ్ సిబ్బందిని కూడా తొలగించాలని ప్రిన్సిపాల్ పైన వొత్తిడి తెస్తున్నారు...

• వివరాలు 2లో

## ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన.. అమరజీవి పొట్టి శ్రీరాములు

**: మంత్రి టీ.జీ భరత్ నివాళులు**

**కర్నూలు, హాస్పిటల్ డిసెంబర్ 15, ప్రభాతవార్త :**
ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ భరత్ అన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కర్నూలు పూల బజార్‌లోని ఆయన విగ్రహానికి మంత్రి టీ.జీ భరత్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అమరావతిలో విగ్రహ స్థాపనకు 6.8 ఎకరాల భూమిని కేటాయించామని, అభివృద్ధి పనుల కోసం టీజీవీ సంస్థల నుంచి కోటి రూపాయలు అందజేస్తామని తెలిపారు. కర్నూలులోని పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. యువత ఆయన ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజ సేవకు అంకితమవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, బీసీ సంక్షేమ అధికారి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆదోని జిల్లా సాధన అంశానికి వ్యతిరేకం వైఎస్సార్సీపీ పార్టీ

**– బీజేపీ తాలూకా కో కన్వీనర్ నాగరాజుగౌడ్, వెల్లాల మధుసూదన్‌శర్మ**



**ఆదోనిటౌన్, డిసెంబరు 15, ప్రభాతవార్త;** ఆదోని జిల్లా సాధన కోసం వ్యతిరేకంగా రోజుకొక అంశంపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేస్తూ ప్రాముఖ్యత లేని అంశాలపైన మాట్లాడుతూ జిల్లా సాధన సమితి కృషిని నీర్వర్యం చేస్తున్నారని వైఎస్సార్సీపీ పార్టీ నాయకులపైన బీజేపీ తాలూకా కో కన్వీనర్ నాగరాజుగౌడ్, వెల్లాల మధు సూదన్శర్మలు ఆరోపించారు. సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2022 మార్చి 31వ తేదీలోన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుమతి మంజూరు చేసి రూ.242 కోట్ల నిధులను విడుదల చేసిందని, 2022 నుంచి 2024 వరకు బైపాస్ రోడ్డు పనులు ప్రారంభం చేయకుండా వైఎస్సార్సీపీ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి నిర్లక్ష్యం చేశారన్నారు. 2024 ఎన్నికల ప్రచార సమయంలో బైపాస్ రోడ్డు బాధితులు అప్పటి బీజేపీ అభ్యర్థి ఇప్పటి బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ పి.వి.పార్థసారథిని కలిసి మీరు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బైపాస్ బాధితులమైన మాకు న్యాయం చేయండని ప్రచార సభలలో అడిగిందన్నారు. అప్పుడు బైపాస్‌బాధితులకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఎమ్మెల్యే పార్థసారథి బాధ్యత తీసుకుని బాధితులందరితో సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి అందరి తో వ్యక్తిగతంగా మాట్లాడి బైపాస్ రోడ్డు పనులు సక్రమంగా జరిగేలా చొరవ చూపారన్నారు. ఎమ్మెల్యే పార్థసారథి చేసే మంచి కార్యక్రమాలు వైఎస్సార్సీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి లేవనెత్తిన ఆదోని జిల్లా సాధన మరియు ఆదోనిని నాలుగు మండలాల విభజన అంశంపైన ఎమ్మెల్యేతోనూ, ఆదోని జిల్లా సాధన కమిటీ ఉద్యమ నాయకులతోనూ కలిసి వచ్చి వైఎస్సార్సీపీ జిల్లా సాధన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కలిసి రావాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్ ఎ.వి.సురేష్, బీజేపీ వెస్ట్ జోన్ అధ్యక్షుడు మహాదేవ, సౌత్ జోన్ అధ్యక్షుడు మహబూబ్‌బాషా, సీనియర్ నాయకులు చెన్నబసప్ప, సౌత్ జోన్ ప్రధాన కార్యదర్శి పగడాల రవికిరణ్, సుబ్రహ్మణ్యం, పూల రఘు, కాకా సింగ్, రామకృష్ణ, మణికంఠ, ప్రశాంత్, ఉరుకుందగౌడ్ పాల్గొన్నారు.

# గృహా నిర్మాణానికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి



**నందికొట్కూరు, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి అవాస్ యోజన ఎన్టీఆర్ గృహా నిర్మాణ పథకం కింద వ్యక్తిగత గృహాల మంజూరు అయిన వారికి పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్తానిక రెవిన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహాసిల్దార్ శ్రీనువాసులు కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు పిక్కిలి వెంటేశ్వర్లు మాట్లాడుతు కేంద్ర రారష్ట ప్రభుత్వాలు ప్రధాన మంత్రి అవాస్ యొజన పథకం కింద రూ.1.50లక్షలు, ఎన్టీఆర్ గృహా పథకం కింతద రూ.లక్ష మొత్తం రూ.2.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందని. పట్టణలలో దాదాపు 400 మందికి గృహాలు మంజూరు అయ్యాయని అయితే లబ్దిదారులకు రిజిష్టర్ పట్టాలు లేదా పట్టా కాగితాలు ఉంటే గాని బిల్లులు పడని పరిస్థితి ఉందన్నారు. కావున వెంటనే రెవిన్యూ అధికారులు వెంటనే పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు చెరుకుచెర్ల గాబ్రియేలు, నరసింహ్మలు, ఎస్ బీబీ,ముత్తుజాబి, శినారాయణ, షికారు మధు, లింగాల శ్రీనువాసులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల హక్కుల కోసం నిరంతర పోరాటం

**పత్తికొండ, డిసెంబరు 15, ప్రభాతవార్త :**

న్యాయవాదుల హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని భారత న్యాయవాదుల సంఘం ఐ.ఏ.ఎల్. జిల్లా అధ్యక్షులు ఎన్.కృష్ణయ్య అన్నారు. సోమవారం స్తానిక బార్ అసోసియేషన్ కారా ్యలయంలో భారత న్యాయవాదుల ఐ.ఏ.ఎల్-2026 క్యాలెండర్ మరియు డైరీలను విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు 1982లో జస్టిస్ కృష్ణయ్యార్ ఆధవ్యంలో దేశంలో ఏర్పడిన భారత న్యాయవాదుల సంఘం అప్పటి నుండి నేటి వరకు న్యాయవాదుల సమస్యల పట్ల అంకితబావంతో పని చేస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని న్యాయవాదుల అనేక సమస్యలు పరిష్కారించడంలో ఐఏఎల్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా కృషి చేస్తుందని ఆయన తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు రూ.10 వేలు స్టైఫండ్ కింద చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదులు తమకు మరింత ప్రోత్సాహాన్ని ఇచి రానున్న రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో పోటీ చేయనున్న చలసాని అజయ్‌కుమారుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి న్యాయవాదుల సంక్షేమం, పరిరక్షణ, భవిషత్తు కార్యాచరణ కోసం సహాకరించాలని ఆయన పిలుపు నిచ్చారు. సీనియర్ జూనియర్ న్యాయవాదులు ఎల్లారెడ్డి, గోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, మల్లికార్జున, నారాయణచౌదరి, ప్రసాద్,నాగభూషణంరెడ్డి, నగేష్, బాలబాష, నరసింహులు, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటరాముడు, లక్ష్మన్న, పంపాపతి, వెంకటేష్, అబ్దుల్‌రజాక్, మధు పాల్గొన్నారు.

# ఘనంగా కేజీబీవీ పాఠశాలలో ఘనంగా కెరీర్ ఫెస్ట్



**మిడుతూరు, డిసెంబరు 15,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థుల భవిషత్‌కు దిశానిర్దేం చేసే ఉద్దేశ్యంతో కెరీర్ ఫెస్ట్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కెరీర్ మరియు మెంటల్ హెల్త్ కౌన్సిలర్ శ్రీరామ్, వోకేషనల్ ట్రైనర్ శంషాద్ బీబీ పాల్గొని నేను,..ఎవరు ? ఐస్ బ్రేకర్ కార్యక్రమం ద్వారా విద్యార్థులను చురుకుగా పాల్గోనేలా సూచించారు. విద్యార్థులు తమ బలాలు, నైపుణ్యాలు, విలువలు గుర్తించేకునే విధంగా వివిధ కార్యకలాపాల ద్వారా మార్గనిర్దేశం చేశారు. ఇందులో బాగంగా బలం చెట్టు కార్యకలాపం, కుటుంబ చర్చలో కెరీర్ అనే చర్చా కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే సైన్స్, ఆర్ట్స్, కామర్స్, స్పోర్ట్స్, టెక్నికల్, సోషల్ సర్వీసెస్ వంటి విభాగాలపై రూపొంధించిన కెరీర్ చార్టులను ప్రదరిశంచి వివిధ వృత్తి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కెరీర్ ఫెస్ట్ ద్వారా విద్యార్థినీలలో ఆత్మవిశ్వాసం పెరిగి తమ అభిరుచులకు అనుగుణంగా కెరీర్ ఎంపికపై స్పష్టత ఏర్పడిందని ఉపాద్యాయులు తెలిపారు,.

# ఆలూరులో కొనసాగుతున్న రిలే దీక్షలు



**ఆలూరు,డిసెంబరు 15,ప్రబాతవార్త:** ఆదోని ను జిల్లాగా చేసేంతవరకు పోరాటం సాగిస్తామని ఆలూరు జేఏసీ నాయకులు కత్తి రామాంజనేయులు, భూపేష్, ఎల్లప్ప, చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. రిలే నిరాహార దీక్షలు 4వ రోజు కొనసాగాయి. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో రిలే దీక్షలకు వాల్మీకి బోయ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబీంనాయుడు, మొలగవల్లి గ్రామ సర్పంచ్ మోహాన్‌రాజ్, కాంగ్రెస్ పార్టీ అధ్యఓఉలు రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు చాపల గోపాల్, వాల్మీకి నాయకులు శ్రీరాములు దీక్షకు సంఘీబావం తెలుపుతు ఆదోని జిల్లా అయితే ఈ ప్రాంతం అభివృద్ధి చెంది సౌలభ్యం కలుగుతుందన్నారు.

# నీతి..నిజాయితీకి.. పాతర..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇది చాలదని ప్రైవేటు భవనంలో నిర్వహిస్తున్న ఈ పాఠశాలకు కొత్త అదనపు గది నిర్మాణానికి మంజూరు చేసిన నిధులను స్వాహా చేసాడు. ఆ నాయకుడు రాజకీయ బలంతో ప్రిన్సిపాల్ని ఏసీబీకీ పట్టించాలనే కుట్రలు కూడా చేశారు. కూటమి రాజకీయ పలుకుబడితో అదనపు గదిని అనవుగాని చోట నిర్మించినట్లు తెలిసింది. ఇవికాదని పేద ప్రజలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలను సైతం తన ఆధీనంలో ఉంచుకున్నట్లు సమాచారం. రాజకీయ పలుకుబడితో ప్రజల ఆస్తులను సైతం ఆక్రమించినట్లు విమర్శలు వినపడుతున్నాయి. ఆ మాజీ ఎంపీపీ ని, మరియు చోటా గ్యాంగ్ ను నియంత్రించపోతే కూటమికే కాకుండా స్థానిక ఎం ఎల్ ఏ కి కూడా చెడ్డపేరు వచ్చే ప్రమాదం ఉంది. ఈయన ఆగడాల పై ఎం ఎల్ ఏ సైతం ఆగ్రహంగా ఉన్నట్లు తెలిసింది.. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల మన్ననలు పొందడానికి కృషి చేస్తుంటే, ఇలాంటి స్థానిక నాయకులు దానికి తూట్లు పొడుస్తున్నారు. తమ ఆధిపత్యాన్ని చెలాయిస్తూ, అవినీతికి పాల్పడుతున్నారు. వీరి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. వీరిని నియంత్రించపోతే జిల్లా స్థాయిలో కూటమి కి చెడ్డ పేరువచ్చే ప్రమాదం ఉందని ప్రజలు అనుకుంటున్నారు.

# అగ్ని ప్రమాదాల.. ఇన్సూరెన్స్ మాయలా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చర్యలు తీసుకోవాల్సిన భాధ్యత ఏంతైనా అధికారులపై ఉంది. నిజానిజాలు బయటకు వస్తాయా అధికారులను లోబరుచు కోని ఇన్సూరెన్స్ కంపెనీ సోమ్ము కోల్లగోడతారా వేచి చూడాల్సిందే. విద్యుత్ సర్క్యూట్ మాకు సంబంధం లేదు.విద్యుత్ సర్క్యూట్ విషయమై విద్యుత్ శాఖ అధికారి ఏ డి ఏ పురుషోత్తం వివరణ కోరగా. విద్యుత్ను పరిశ్రమల వరకు సరఫరా అందించడం వరకే మా విద్యుత్ అధికారుల బాధ్యతని పరిశ్రమలలో ఏం జరిగినా మాకు సంబంధం లేదని తెలిపారు. :ఏడున్నర కోటి ఆస్తి నష్టం. విద్యుత్ సర్క్యూట్ తో జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఏడున్నర కోట్ల రూపాయలు పత్తి ఆస్తి నష్టం జరిగిందని.. మిషన్లు కాకుండా ఆస్తి నష్టం జరిగిందని పరిశ్రమ యజమాని ఇస్వి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఎస్ఐ మహేష్ తెలిపారు. :సీసీఐ పత్తికి ఎటువంటి నష్టం లేదు. సి సి ఐ అధికారి శ్రీనివాసులు. డిసెంబర్ 11న విద్యుత్ సర్క్యూట్తో అగ్ని ప్రమాదం జరిగిన జిన్నింగ్ మిల్లు సంఘటనలో సీసీఐ ద్వారా కొనుగోలు చేసిన పత్తికి ఎటువంటి నష్టం జరగలేదని సిసిఐ అధికారి శ్రీనివాసులు తెలిపారు. విద్యుత్ సర్క్యూట్ జరగక ముందు రోజున 22 వందల క్వింటాల పత్తి కొనుగోలు చేశామని ఆ పత్తికి ఎటువంటి నష్టం జరగలేదని ఆయన తెలిపారు.

# విశాఖపట్నంలో జరిగే మహాసభలను జయప్రదం చేయండి



**ఆదోనిలీగల్, డిసెంబరు 15, ప్రభాతవార్త;** ఈనెల 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ 18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ కార్యదర్శి తిప్పన్న పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చే లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి పని గంటలు పెంచుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా 8 గంటల పని విధానాన్ని 13 గంటల వరకు పని చేయించాలని మంత్రివర్గం నిర్ణయం సరైనది కాదన్నారు. వర్కర్లందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఆటో భవనం హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలన్నారు. విశాఖపట్నంలో జరిగే ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఆటో యూనియన్ నాయకులు ఎల్లప్ప, గోపాల్, అంజని, వీరేష్, రాజు, బాషా పాల్గొన్నారు.

# సింగరాజుపల్లెను ప్రత్యేక పంచాయితీ చేయాలి

**కొత్తపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్తః**

మండల పరిధిలోని గుమ్మాడాపురం గ్రామ పంచాయితీలో ఉన్న సింగరాజుపల్లె గ్రామం ప్రత్యేక గ్రామ పంచాయితీ చేయాలని సర ్పంచ్ నక్క విజయ్‌కుమార్, టీడీపీ మాజీ మండల కనీ ్వనర్ జడ్డు వెంకటరెడ్డి, సిపిఎం మండల కార ్యదర్శి నక్క స్వాములు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లి ఎంపీడివో దాసరి మేరికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గుమ్మడాపురం గ్రామ పంచాయితీలోని మజరా గ్రామమైన సింగరాజుపల్లె గ్రామాన్ని ప్రత్యేక పంచాయితీగా ఏర్పాటు చేయాలని మాగ్రామం నుండి సచివాలయానికి ప్రభుత్వ పథకాలు ధరఖాస్తు చేసుకోవాలన్న పనుల నిమిత్తం వెళ్లాలన్న గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావునా సింగరాజుపల్లెను ప్రత్యేకపంచాయితీగా ఏర్పాటు చేయాలని గ్రామ సర ్పంచ్ తీర్మాణం చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎంపీడివో మాట్లాడుతూ ప్రత్యేక పంచాయితీ సమాచారాన్ని జిల్లా అధికారులకు పంపుతామన్నారు. ఈకార్యక్రమంలో మల్లయ్య, భాస్కర్, శివకుమార్, హరికృష్ణ, రంగన్న, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకొచ్చిన ఏవో..




**కోసిగి, డిసెంబరు 15, ప్రభాతవార్త :** ఎన్నో నెలలుగా నిరూపయోగంగా ఉన్న రైతు సేవా కేంద్రాన్ని విని యోగంలోకి తీసుకొచ్చి రైతులకు సేవలను అందించేందుకు కోసిగి వ్యవసాయాధికారి వరప్రసాద్ కృషి చేసి అందుబాటులోకి తీసుకొచ్చాడు. కోసిగి మండల కేంద్రంలోని భూగేని చెరువులో నిర్మించిన రైతు సేవా కేంద్రం గత కొన్ని రోజులుగా వృధా పడి ఉంది.. భవనం సిద్ధం చేసారే గానీ ఎలాంటి సేవలు అందలేక పోవడంతో గమనించిన వ్యవసాయాధికారి వరప్రసాద్ తానే సంకల్పించుకుని ప్రొక్లైనర్‌తో భవనం చుట్టూ అల్లుకున్న ముళ్ల కంపలను తొలగించి రైతు సేవా కేంద్రాన్ని వినియోగంలోనికి తీసుకొచ్చారు.. దీంతో సోమవారం ఈ రైతు సేవా కేంద్రా ద్వారా ప్రభుత్వం రైతులకు అందించిన యూరియాను పంపిణీ చేసారు.. మండల కేంద్రంతో పాటు సజ్జలగుడ్డం, పెద్దభూంపల్లి గ్రామాల రైతులకు ఈ ఎరువులను అందించారు.. నిరూపయోగంగా ఉన్న రైతు సేవా కేంద్రంను ఇలా రైతుల కోసం సిద్ధం చేసిన వ్యవసాయాధికారి వరప్రసాద్‌ను రైతులు గ్రామ పెద్దలు అభినందించారు..ఈ సందర్భంగా వ్యవసాయాధికారి వరప్రసాద్ మాట్లాడుతూ రబీపంటలు సాగు చేసిన రైతులు యూరియా కోసం సంబందిత రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించినట్లయితే రైతుల పొలాలలను రిజిస్ట్రేషన్ చేసి యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందనా ్నరు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రైతులకు అందించడం జరుగుతుందన్నారు.. ఈ అవకాశాన్ని రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..

# ఫిల్టర్‌బెడ్ నిర్మాణం పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు




**హాలహర్వి, డిసెంబరు 15, ప్రభాతవార్త;** ఫిల్టర్ బెడ్ నిర్మాణం పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మల్లికార్జునయ్య, ఏఈ వెంకటరమణి అన్నారు. సోమవారం మండలంలోని విరుపాపురం గ్రామంలో ఫిల్టర్‌బెడ్ నిర్మాణం పనులను వారు పరిశీలించారు. పనుల్లో నాణ్యత, ఫిల్టర్ బెడ్ నిర్మాణం పనులపై వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్‌లు కాలం చెల్లిపోవడంతో మరమ్మతుల కోసం రూ.20 లక్షలు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపిస్తే బిల్లులు మంజూరు చేయమని హెచ్చరించారు. ఫిల్టర్ బెడ్ నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా శ్రీనివాసులు ఎన్నిక



**ఆదోనిలీగల్, డిసెంబరు 15, ప్రభాతవార్త;** తిరుపతి నగరంలో కచ్చాపి ఆడిటోరియంలో ఎస్ఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 25వ మహాసభలు జరిగాయి. ఇందులో ఆదోని పట్టణానికి చెందిన శ్రీనివాసులను రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వస్తామన్నారు. రాష్ట్ర సభ్యుడగా ఎన్నికైన ఆదోని పట్టణ ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు శశిధర్, సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్న రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికై పోరాడతామన్నారు.

# దేవనకొండ నూతన సీఐగా వి.వేణుగోపాల్



**దేవనకొండ, డిసెంబరు 15, ప్రభాతవార్త;**

దేవనకొండ మండల పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా వి.వేణుగోపాల్‌ను నియమిస్తూ డీఐజీ కోయ ప్రవీణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ వంశీనాథ్ కడప జిల్లా టూటౌన్ సీఐగా బదిలీ అయ్యారు.

# కబడ్డీ పోటీల్లో బాలికల జట్టు విజయం



**హొళగుంద, డిసెంబరు 15, ప్రభాతవార్త;** ఇటీవల గుంటూరులో జరిగిన 51వ రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో కర్నూలు జిల్లా బాలికల జట్టు మూడో స్థానం సాధించింది. ఈ జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హొగుందకు చెందిన విద్యార్థినీలు సి.భూమిక, సి.ఐశ్వర్య, పి.అనురాధ, కె.గాయత్రీలు ప్రాతినిత్యం వహించారు. ఈ సందర ్భంగా సోమవారం విద్యార్థినీలను పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు.

**– త్రోబాల్ పోటీల్లో హొళగుంద మండల టీమ్ రన్నరప్‌కు ఎంపిక**



ఆదోనిలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో హొళగుంద మండల టీం రన్నరప్‌గా ఎంపికయ్యింది. అలాగే విద్యార్థుకలు రోటరీ క్లబ్ వారు నిర్వహించిన క్రీడల్లో జెడ్పీహెచ్ హైస్కూల్ హొగుంద బాలికల కబడ్డీ జట్టు విజయం సాధించింది. ఈ సందర్భగా పాఠశాల హెచ్ఎం కబీర్‌సాబ్ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. కబడ్డీ జట్టు బాలికలకు, ఉపాధ్యాయిలకు షీల్డ్, మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. క్రీడల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు.

# ఆదోని జిల్లా సాధన కోసం పోరాడుదాం



**హొళగుంద, డిసెంబరు 15, ప్రభాతవార్త;** ఆదోని జిల్లా ఏర్పాటు కోసం ప్రతిఒక్కరూ పార్టీలకు అతీతంగా కలిసి రావాలని ఆదోని జిల్లా ఏర్పాటు సమితి నాయకులు ఆవుల చంద్రశేఖర్, వైకాపా మండల కన్వీనర్ షఫీవుల్లా, టీడీపీ నాయకులు ఎర్రిస్వామి, ఈరన్న తదితరులు పిలుపునిచ్చారు. వారు జేఏసీ నాయకులతో కలిసి స్థానిక వాల్మీకి సర్కిల్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పాటుతో ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు, ఆదోని తదితర నియోజకవర్గాల అభివృద్ధితో పాటు ఆయా మండలాల అభివృద్ధి కూడా జరుగుతోందన్నారు.ప్రతిఒక్కరూ పార్టీలకు అతీతంగా ఆదోని జిల్లా ఏర్పాటు కోసం కదలిరావాలని పిలుపునిచ్చారు. వివిధ పార్టీల నాయకులు, జేఏసీ నాయకులు ముద్దప్పగౌడ, సింధువాళం కృష్ణయ్య, అశోక్, బాగోడి రాముడు, మల్లి, రమేష్, యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి



**ఆళ్లగడ్డ, డిసెంబరు 15, ప్రభాతవార్తః** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగాసోమవారం పట్టణంలోని ఆయన విగ్రహానికి తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి, కమిషనర్ కిశోర్, ఎంపీడివో నూర ్జహాన్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అరి ్పంచారు. వారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేస్తు ప్రాణత్యాగం చేసి అమరజీవి అయిన పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగుజాతి మరువలేనిదని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ ఉశేన్ బాష, అంగన్వడి సూపర్‌వైజర్లు దస్తగిరమ్మ, పార్వతీ, పాల్గొన్నారు.

# మొరాయిస్తున్న ఇంటిస్థలాల ధరఖాస్తు సర్వర్

**వెల్దుర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇంటిస్థలాలు లేని నిరుపేదలు మీ గ్రామసచివాలయాల్లో ధరఖాస్తు చేసుకోవాలని ప్రకటన చేసిన విషయం తెలిసిందే.అయితే ఇంటిస్థలాలు లేని నిరుపేదలు నిత్యం సచివాలయాలకు వెళ్లి డిజిటల్ అసిస్టెంటలను సంప్రదించగా సర్వర్ ఒక వారం నుంచి రావడం లేదని సమాధానమిచ్చారని ధరఖాస్తుదారులు వాపోతున్నారు. సర్వర్ వస్తే మీ ధరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని చెప్పారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స ్పందించి సర్వర్ సమస్యను పరిష్కరించాలని ధరఖాస్తుదారులు కోరుతున్నారు.

# తెలుగు ప్రజల స్ఫూర్తిదాత పొట్టి శ్రీరాములు



**బండిఆత్మకూరు, డిసెంబరు 15, ప్రభాతవార్తః** తెలుగు ప్రజల స్ఫూర్తిదాత అని తహశీల్దార్ పద్మావతీ, ఎంపీడివో గాయత్రి అన్నారు. ఈమేరకు పొటి ్ట శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని తహశీల్దార్ కార్యాలయంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పిం చారు. ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసు రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా పట్టిపాడు గ్రామంలో జన్మించారన్నారు.డిప్యూటి ఎంపీడివో పురుశోత్తమ్, చంద్రమౌళి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ లక్ష్మినరసింహా, విఆర్వోలు పాల్గొన్నారు.

# విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు మరియమ్మ మృతి



**మహానంది, డిసెంబరు 15, ప్రభాతవార్త.ః** మహానంది మండలం అబ్బీపురం గ్రామంలోని అరుంధతి ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు ఈఎస్ఎస్ మరియమ్మ (79) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామంలోఎలాంటి ప్రభుత్వం పాఠశాలలు లేని 1956వ సంవత ్సరంలో ఏర్పాటు చేసి ఎయిడెడ్ ప్రాధమిక పాఠశాలలో 4, 5 తరగతులకు విద్యాబోధన చేశారు. ఈమె 2021లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అనాటి డిఈవో జన్నార్ధరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ప్రస్తుతం మరియమ్మ నంద్యాలలోని పెద్దచర్చి ప్రాంతంలో పదవి విరమణ చెందాక సుమారు 21 సంవత ్సరాల నుంచి క్రైస్తవ భక్తులకు అధ్యాత్మిక బోధనలు చేస్తు కాలంగడిపేవారు. ఈమె మృతికి మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ కొమ్మ వేణుగోపాల్‌రెడ్డితో పాటు పలువురు సంతాపం తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న చంద్రికలు సీజ్



**మహానంది, డిసెంబరు 15, ప్రభాతవార్తః**

అటవీ అధికారుల అనుమతులు లేకుండా తరలించేందుకు సిద్ధం చేస్తుండగా చంద్రికల వాహానాన్ని అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. మహానంది మండల పరిధిలోని గోపవరం గ్రామంలో అనామతుగా నిల్వచేసిన చంద్రికలు రెండు రోజుల క్రితం బొలెరో వాహనంలో తరలించేందుకు సిద్ధం చేస్తుండగా అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకొని గాజులపల్లె రైల్వేస్టేషన్ వద్ద ఉన్న డిపోకు తరలించినట్లు తెలుస్తోంది, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జాతీయస్థాయి క్రికెట్ జట్టులోకి మాంటిస్సోరి విద్యార్థి



**కర్నూలు విద్య, డిసెంబరు 15, ప్రభాతవార్త.ః** కర్నూలు పట్ట ణం ఏ క్యాంపులో ఉన్న మాంటిస్సోరి పాఠశాలలో 9వ తరతగి చదువుతున్న పి శ్రీవేంద్రనాథ్ గుంటూరు జిల్లా స్థాయిలోజరిగిన క్రికెట్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాజస్థాన్‌లో జనవరిలో జరగబోయే అండర్-14 క్రికెట్ జాతీయస్థాయి జట్టులో చోటు సంపాదించడం జరిగింది. ఈసందర ్భంగా మాంటిస్సోరి పాఠశాలల అధినేత కె ఎన్ వి రాజశేఖర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో శ్రీవేంద్రనాథ్ ఉత్తమ ప్రదర్శనతో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని మరియు పాఠశాల విద్యార్థులకు చదువుతో పాటు వారి శారీరక ధారుడ్యం మరియు మానసిక ఉల్లాసం ఆటలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.

# అట్టహాసంగా ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకారం



**బండిఆత్మకూరు, డిసెంబరు 15, ప్రభాతవార్తః** బండిఆత్మకూరు శ్రీలక్ష్మిజనార్ధనస్వామి, ఆంజనేయస్వామి దేవస్థానాల నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత ్సవం అట్టహాసంగా నిర్వహించారు. నంద్యాల డివిజన్ దేవాదాయశాఖ అధికారి హరిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. ఈదేవస్థానం చైర ్మన్‌గా వెంకటరామిరెడ్డి, కమిటీ సభ్యులుగా ఎస్ వెంకటరామిరెడ్డి, నాగపుల్లయ ్య, ఏ శశికళ, సురేంద్రకుమార్, జయంతి, సురేష్, రాజేశ్వరి, లక్ష్మీదేవి ప్రమాణస్వీకారం చేశారు. ఎక్స్‌అఫీషియో మెంబరుగా రాఘవయ్య అచారి ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారి నాగప్రసాద్, బండిఆత్మకూరు తెదేపా మండల కన్వీనర్ లాయర్ కృష్ణారెడ్డి, మాజీ కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం స్ఫూర్తిదాయకం



**కొత్తపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్త.ః** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం స్ఫూర్తిదాయకమని తహశీలా ్దర్ ఉమారాణి, ఎంపీడివో మేరి అన్నారు. వారు సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అరి ్పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టి శ్రీరాములు తన ప్రాణత్యాగంతో నాందిపలికారని కొనియాడారు. డిప్యూటి తహశీల్దార్ ఆరుణ, పెద్దన్న, మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం, డిప్యూటి ఎంపీడివో కెపిఆర్ శర్మ, ఏపీవో విమలమ్మ పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా పంపిణి



**కొత్తపల్లె, డిసెంబరు 15, ప్రభాతవార్తః** రైతులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా యూరియా పంపిణి చేస్తున్నామని తహశీల్దార్ ఉమారాణి, మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగంలు అన్నారు. సోమవారం కొండపల్లి రైతుసేవా కేంద్రంలో యూరియా పంపిణి చేశారు. మండలంలో 96 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అవసరమున్న రైతులందరికి యూరియా అందేలా చుస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాగంపల్లి సొసైటి చైర ్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, ఎస్ఐ జయశేఖర్, వ్యవసాయ విస్తణాధికారి శ్రీనివాసులు, రైతుసేవా సిబ్బంది, విఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



**రుద్రవరం, డిసెంబరు 15, ప్రభాతవార్తః**

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. ఏవో సుబ్రమణ్యం డిప్యూటి ఎంపీడివో (జిఎస్‌డబ్ల్యుఎస్) ప్రసాద్‌రెడ్డి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి అమర్‌రహే భారత మాతకు జై అంటూ నినాదాలతో దేశభక్తిలో సూ ్ఫర్తిగా పొట్టి శ్రీరాములని ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో మండల పంచాయితీ సిబ్బంది, మండలంలోని పలు సచివాలయా సిబ ్బంది ఉన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళీలు



**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** పట్టణంలోని వైయస్సార్ నగర్‌లోని నేతాజీ సుబాష్ చంద్రబోస్ అవాసియా విద్యాలయం హాస్టల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ మాజీ సభ్యురాలు ఎరుకల రాజేశ్వరమ్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతు తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహామార దీక్ష చేశారన్నారు.ఆయన ఆశయాలను స్పూర్థిగా తీసుకొని దేశ సేవలో నిబద్దత,నిజాయితీ,భాధ్యతలతో మనమందరం సేవ చేయాలన్నారు. స్టార్ సొసైటి ప్రధాన కార్యదర్శి గడ్డం సుబ్బరాయుడు, హాస్ట ల్ వార్డెన్ నాగలక్ష్మి, లక్ష్మిదేవి. కమలాభీ, సౌజన్య, మమత, ఏఎన్ఎం రేవతి, ఆశలు విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తే చంద్రబాబుకు పతనం తప్పదు..!

**: వైసీపీ నేతలు పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి : కర్నూలు ర్యాలీకి భారీగా తరలి వెళ్లిన వైసిపి నాయకులు..**



**పెదకడబూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను సీఎం చంద్రబాబు నాయుడు బలవంతంగా ప్రైవేట్ పరం చేస్తే పతనం తప్పదని వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఆర్ పురుషోత్తం రెడ్డి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డిలు హెచ్చరించారు మెడికల్ కాలేజీలను ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రమైన కర్నూల్ లో చేపట్టిన ర్యాలీకి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, యువనేత ప్రదీప్ రెడ్డి ఆదేశాలతో పెద్ద కడబూరు మండలం నుండి ప్రత్యేక వాహనాల్లో ఆయా గ్రామాలకు చెందిన వైసీపీ ముఖ్య నాయకులు భారీగా తరలి వెళ్లారు గ్రామాల్లో చేపట్టిన కోటి సంతకాల కాపీలను వైసిపి జిల్లా కార్యాలయానికి తీసుకెళ్లారు వాటిని అక్కడనుండి విజయవాడకు తరలించి పార్టీ అధినేత వైయస్ జగన్ సమక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాల ప్రతులను రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు అందజేయనున్నారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఉద్దేశం తో వైసిపి ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వము పూర్తి చేయకుండా వాటిని ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడం సిగ్గుచేటని దీంతో వైద్య విద్యార్థులకు కూడ తీవ్ర అన్యాయం జరుగు తుందన్నారు అమరావతి నిర్మాణాలకు లక్షల కోట్లు ఖర్చు చేసే చంద్రబాబు నాయుడు 80 శాతం పూర్తయిన మెడికల్ కాలేజీలకు 5000 కోట్లు కేటాయించలేరా అని ప్రశ్నించారు ఇప్పటికైనా మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలన్న ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీపొట్టిశ్రీరాములుకు ఘధన నివాళ్లు



**కోవెలకుంట్ల, డిసెంబరు 15,ప్రభాతవార్త :** శ్రీపొట్టిశ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని అయనకు స్థానిక తహాశీలుదారు కార్యాలయంలో ఘన నివాళుళ్లు అర్పించారు. సోమవారము శ్రీపొట్టిశ్రీరాములు వర్ధంతి కావడముతో కోవెలకుంట్ల రెవెన్యు కార్యాలయం తహాశీలుదారు పవన్‌కుమారు అద్వర్యంలో నిర్వహించే గ్రీవెన్సుకు ముందుగనే పొట్టిశ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి అయన అంద్రా రాష్ట్ర సాదన కోసం చేసిన కృషి ఎనలేదని కోనియాడారు. వెలుగు ఎపియం చంద్రశేఖరు, యంపిడిఓ వరప్రసాదరావు, ఇతర శాఖల అదికారులు పాల్గొన్నారు

## అమరజీవి పొట్టిశ్రీరాములు చిరస్మరణీయుడు



**పగిడ్యాల,డిసెంబరు 15,ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములు చిర స్మరణీయుడనీ డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ ఆధ్వర్యంలో సోమవారం పొట్టి శ్రీరాములు వర్థంతి ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎంపిడిఓ, డిప్యూటి ఎంపిడిఓ అబ్బుర్ రహీం, ఎంఈఓ యం.మురళీమోహన్‌రెడ్డి పూలమాలువేసి నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం అమరజీవి పొట్టిశ్రీరాములు చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షలో 58వ రోజున మద్రాసు (చెన్నై) మైలాపురంలోని బులుసు సాంబమూర్తి గృహంలో 1952 డిశంబరు 15న ఆయన ప్రాణాలు కోల్పోయారన్నారు. ఆయన త్యాగఫలితంగా భాషాసంయుక్తరాష్ట్రంగా దేశంలో 1953 అక్టోబరు 1న ఆంధ్రరాష్ట్రం ఏర్పడటంతో ముఖ్యమంత్రిగా ప్రకాశంపంతులు బాధ్యతలు నిర్వహించారన్నారు. ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ షేక్ మన్సూర్, ఎపిఓ మద్దిలేటి, ఎంఈఓ యర్రం మురళీమోహన్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగ్రేంద్రకుమార్, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇజనీరింగ్ అసిస్టెంట్‌లు, మహిళాపోలీస్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో విజయవంతం చేయండి

**వెల్దుర్తి, డిసెంబర్15, ప్రభాతవార్త :**



ఈనెల21న నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామళ్లకోట పిహెచ్‌సి డాక్టర్.భువనతేజ అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సుహా సినమ్మ, రామళ్లకోట, గోవర్ధనగిరి పిహెచ్‌సిల డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఆశా,అంగన్‌వాడీ కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరాలలోపి చిన్నారులు వెల్దుర్తి మండలంలో 6088 మంది ఉన్నారని, వీరి కోసం 54 పోలియో బూత్‌లు ఏర్పాటుచేశామన్నారు. 21న పోలియోబూత్‌లలో చిన్నారులకు పోలియోచుక్కలు వేస్తారన్నారు. ఇక 22,23న ఇంటింటికి తిరిగి మిగిలిన చిన్నారులకు పోలియోచుక్కలు వేసి పూర్తిచేయాలన్నారు. ఎంపిహెచ్ఎస్‌లు మోహన్, నాగలక్ష్మీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పద్మజ, శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి



**వెల్దుర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలో సోమవారం అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతిని ఆర్యవైశ్యసంఘం నాయకులు నిర్వహించారు. మెయిన్ బాజార్‌లో ఉన్న పొట్టిశ్రీరాములు, గాంధీజీ విగ్రహాలకు వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆంధ్రరాష్ట్ర అవతరణకై అమరుడైన పొట్టిశ్రీరాములు త్యాగాన్ని ఆంధ్రరాష్ట్ర ప్రజలు మరువకూడదన్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏ.క్రిష్ణకిరణ్, ఆర్యవైశ్యసంఘం జిల్లానాయకులు వేముల శేషు, చాటకొండ కార్తీక్‌కుమార్,సంఘం సభ్యులు ఓంగోలుసాయి, జ్ఞానేశ్వరయ్య, శ్రీకాంత్ అభినవ్, చిన్నిశ్రీనివాసులు, కాంతు, రాజేష్, మారుతి, అమ్మవారిశాలశీను పాల్గొన్నారు.

**తహశీల్దార్ కార్యాలయంలో అమరజీవికి నివాళులు.. :** మండల తహశీల్దార్ కార్యాలయంలో పొట్టిశ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని అమరజీవి చిత్రపటానికి మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, డిటి గురుస్వామిరెడ్డి, సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచి, తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి అన్నారు. మండల సర్వేయర్ సునీల్‌కుమార్, ఆర్ఐ మంజుల, విఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అత్యవసర సమావేశం వాయిదా

**వెల్దుర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**

వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ అత్యవసర సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు సోమవారం ఇఓ లక్ష్మీనాథ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో కాంట్రాక్టు కార్మికుల వేతనాల పంపిణీకై ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంకు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యురాలు హాజర య్యారని, మిగతా వార్డుసభ్యులు రాకపోవడంతో కోరం లేక వాయిదా వేశామని, ఈనెల 17న సమావేశం నిర్వహిస్తామన్నారు. ఇందుకు అందరు సహాకరించాలని ఆయన కోరారు.

## బ్రహ్మగుండంలో గుర్తుతెలియని వృద్దుడు మృతి



**వెల్దుర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని శైవక్షేత్రమైన బ్రహ్మగుండంలో పాతకొనేరుకు వెళ్లే రహదారిలో సోమవారం గుర్తుతెలియని వృద్దుడు మృతదేహాన్ని అటుగా వెళ్తున్న వారు గమనించారు. అతను గత కొంత కాలంగా బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లుగా తెలిసింది. అనారోగ్యం కారణంగా మరణించాడో లేక ఏమైనా విషపురుగులు కుట్టాయో తెలియాల్సి ఉంది.ఇతని వయస్సు దాదాపు 50 సంవత్సరాలకు పైగా ఉన్నట్లు సమాచారం

## గవర్నమెంట్ నర్సింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

**కర్నూల్ హాస్పిటల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**



కర్నూలు గవర్నమెంట్ నర్సింగ్ కళాశాలలో గౌరవనీయ ప్రిన్సిపాల్ శ్రీమతి డా. ఆర్. పద్మావతి మేడంగారి ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొదటి సంవత్సరంలో చేరిన బీఎస్సీ నర్సింగ్ (4 ఏళ్ల కోర్సు) విద్యార్థులు 98 మంది, 2 ఏళ్ల నర్సింగ్ కోర్సులో చేరిన 16 మంది విద్యార్థులు,ఎమ్మెస్సీ నర్సింగ్ కోర్సులో కొత్తగా చేరిన విద్యార్థినులు పాల్గొన్నారు. అదే సందర్భంలో రెండవ సంవత్సరం పూర్తి చేసి వెళ్లుతున్న ఎమ్మెస్సీ నర్సింగ్ విద్యార్థినులకు వీడ్కోలు సభ కూడా ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతు నర్సింగ్ వృత్తిలో సత్ప్రవర్తన, శాసనం, రోగుల పట్ల సేవాభావం ఎంతో ముఖ్యమని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో సభను మరింత ఆకర్షణీయంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జి జి హెచ్ శానిటైజేషన్‌లో అవకతవకలు

**కర్నూల్ హాస్పిటల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**

ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలు నందు శ్రీనివాస రెడ్డి అను శానిటేషన్ ఎజ్నే అతను కేవలం 189 మంది ఉద్యోగులతో ఏజెన్సీ నడిపి నెలకు 20 లక్షలు చొప్పున ఉద్యోగుల జీతల్లో, యునిఫోరం మరియు రసాయనాలు, పరికరాలు లేకుండా కోట్లల్లో ప్రజాధనం కొల్లగొట్టుట జరిగినది. ఏజెన్సీ మారిందని ఎప్పటికప్పుడు 250 మందిని డబ్బులు తీసుకొని ఉద్యోగాలు పెర్లు ఎక్కిన్చుట జరిగినది. దీనిలోపల ఈనాడు విలేకరి ప్రమేయంతో అవినీతి ఎంతో జరిగినది, ప్రజా ధనం దుర్వినియోగం జరిగినది.ఇప్పటికి చట్టవేతిరేక పనులు చేయుచుచున్నాడు. జీతాలు పాతవి నిబందన ప్రకం ఇంకాఇవ్వలేదు,చుట్టుపక్కావారిని దొంగ ఆర్జిలతో ఇబ్బందులకు గురిచేస్తూ దౌర్జన్యం చేయుచున్నాడు. జిల్లా కలెక్టర్ కర్నులు వారు సమగ్ర ఎంక్వయిరీ ఏసీబీ వారితో చేయిచి ప్రజాధనం కాపాడమని వారినుంచి రికవరీ చేయాలనీ, క్రమశిక్షణ చర్యలు తీసుకోమని కరడమైనది.

## ఇందన పొదుపు వారోత్సవాలు ప్రజల బాగస్వామ్యంతో విజయవంతం

**నంద్యాల, డిసెంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి :**



ఇందనాన్ని పొదుపు చూస్తు బావితరాలనాణ్యమైన విద్యుత్ అదించిచడమే లక్ష్యంగా ఇందన పొదుదను వారోత్స వాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టరు రాజకుమారి తెలిపారు. సోమవారము కలెక్టరేట్‌లో అమె మాట్లాడుతూ ఇందనాన్ని సమర్దవంతముగా వినియోగించాలనే ఉద్దేశ్యంతో 2001వ సంవత్సరములో ఇందన పొదుపు చట్టాన్ని ప్రవేషపెట్టినట్లు తెలిపారు. పోట్రోలు డీజల్ గ్యాస్ విద్యుత్ వంటి సహజ వనరులు మన నిత్య జీవితములో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వాటిని అవసరమైన మేరకు మాత్రమే వినయోగిస్తూ ప్రత్యామ్నాయియ వనరులపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. గృహోపకరణాల విషయంలో ఫైవ్ స్టారు రేటింగ్ ఉన్న పరికరాలు వినియోగిస్తే విద్యుత్ బిల్లులో గననీయమైన అదా సాద్యమవుతుందని చెప్పారు. సాదారణ బల్బుల స్థానములో ఎల్‌విడి లైట్లు ఉపయోగించడము ద్వారా సుమారు 50శాతము వరకు విద్యుత్ అదా చేయవచ్చుని చెప్పారు.

## ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



**మంత్రాలయం, డిసెంబరు 15, ప్రభాతవార్త;** నియోజక వర్గకేంద్రమైన మంత్రాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్రానికి పొట్టి శ్రీరాములు చేసిన సేవలను కొనియాడారు. పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎంఈఓ రాఘన్న, ఆర్ఐ జనార్ధన్‌రావు, వీఆర్వో భీమయ్య పాల్గొన్నారు.

## ఏపిటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా రాజమౌళి ఎంపిక..



**కోసిగి, డిసెంబరు 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్) జిల్లా గౌరవ అధ్యక్షులుగా కోసిగికి చెందిన ఉపాధ్యాయుడు ఎస్‌పి. రాజమౌళినిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఆదోని జ్యోతిర్మయి కళాశాలలో జరిగిన జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో కోసిగిలోని జెబియం ప్రాథమిక పాతశాలలో పిఎస్ హెచ్‌ఎంగా విధులు నిర్వర్తిస్తున్న రాజమౌళిని జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినట్లు రాజమౌళి తెలిపారు. జిల్లాకమిటీలో తనకు ప్రాముఖ్యత కల్పించి జిల్లా స్థాయిలో గౌరవం ఇచ్చి తనను గౌరవించిన జిల్లా కార్యవర్గంకు అలాగే కార్యవర్గ సభ్యులకు రాజమౌళి ధన్యవాదాలు తెలిపారు.. ముఖ్యంగా తనకు ఇచ్చిన ఈ జిల్లాలో కోసిగి నుండి తనకు ఈలాంటి పదవి ఇచ్చి తనకు మరింత బాధ్యతలను అప్పగించిన ఎపిటిఎఫ్ రాష్ట్ర, జిల్లా ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన అభినందలు తెలుపుతూ ఈ పదవిలో తన సాయశక్తుల పనిచేసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.. మండలంలో కొత్తగా ఉపాధ్యాయ బాధ్యతలను చేపట్టిన టీచర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా ఎపిటిఎఫ్ ద్వారా పరిష్కారం చేస్తామన్నారు..జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎంపికైన రాజమౌళి ఉపాధ్యాయుడిని కోసిగి మండలంలోని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు..

## ట్రైనింగ్ ప్రోగ్రాంలో పాల్గొన్న మండల కన్వీనర్



**గడివేముల, డిసెంబరు 15, ప్రభాతవార్త;** మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ట్రైనింగ్ ప్రోగ్రాంలో గడివేముల టీడీపీ మండల కన్వీనర్ పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ఇంతియాజ్‌అహ్మద్ పాల్గొన్నారు. గడివేముల మండల కన్వీనర్ పంట దిలీప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ట్రైనింగ్ ప్రోగ్రాంలో తమకు అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చూడాలని హోమంత్రి ఆదేశించారన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారన్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాలపై ప్రజలఅభిప్రాయాలను సేకరించాలని తెలిపినట్లు ఆయన చెప్పారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



**గడివేముల, డిసెంబరు 15, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను ఎంపీడీఓ వాసుదేవగుప్తా, తహసీల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు చేసిన సేవలను, కృషిని కొనియాడారు. పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివన్నారు. రెవెన్యూ, మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కార్యవర్గ కమిటీ ఎన్నిక..



**కర్నూలు, డిసెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి :** నగరం లోని రాజ్ విహార్ సెంటర్ దగ్గర లోని శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో మదాసికురువ మదారి కురువ(కురువ) హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులు: నగరి నాగ భూషణం, జిల్లా అధ్యక్షులు: నేనికే రామ కిష్టప్ప, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్: మంకే వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు గా జెల్లీ మధు, కాల్వ ముని, దిద్దికాటి భీరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి గా కురువ శివ, సహాయ కార్యదర్శి లు కురువ వీరేష్,మంకే లక్ష్మన్న, పుల్లం రాజు, జిల్లా కోశాధికారి గా కురువ వెంకటగిరి వీరందరిని కులజుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న మదాసి కురువ, పాల్గొని, ఏకగ్రీవంగా ఎన్నికైన నాయకులకు నియామాక పత్రాలు అందజేసి, పూలమాల తో సన్మానించి శుభాకాంక్షలు తెలుపడం జరిగినది, సుంకన్న మదాసి కురువ మాట్లాడుతూ కర్నూలు జిల్లా కమిటీ సభ్యులు ఏడు నియోజకవర్గం కమిటీ లను, 26 మండల కమిటీలను, జిల్లాలోని 500 గ్రామాల నుండి గ్రామానికి 10 మంది చొప్పున 5000 మంది నాయకులను తయారు చేయాలి అని తద్వారా మన హక్కులు, రాజ్యాధికారం సాధన సాధ్యమవుతుందని పిలుపు నిచ్చారు. రాష్ట్ర కోశాధికారి, ఎల్ల రాముడు,ఆర్గనైజింగ్ సెక్రటరీ భరత్ కుమార్,కార్యవర్గ సభ్యులు సీత రాముడు, నాయకులు బజారి, గోవిందు, లక్ష్మి నారాయణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల నెరవేరిన వేళ..

**: రాష్ట్ర ఆఫ్కాఫ్ ఛైర్మన్ గా బి.ఎస్.నవీన్ కుమార్ నియామకాన్ని స్వాగతిస్తున్నాం**



**కర్నూలు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆఫ్కాఫ్ ఛైర్మన్ గా ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన బి.ఎస్. నవీన్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆరు దశాబ్దాల నాటికల నేటితో నెరవేరిందని ఉమ్మడి కర్నూలు జిల్లా బెస్త సంఘల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కర్నూలు నగరంలోని మత్స్య వ్యాపార సముదాయ ప్రాంగణంలో మత్స్యకారుల సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ రమేష్ లు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సొసైటీ జనరల్ సెక్రెటరీ బరికె శ్రీనివాసులు, సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కమిటీ సభ్యులు గణేష్, ఎద్దుల వెంకటేష్, సుబ్రహ్మణ్యం, రమణ, గోపి, తెలుగు మధు, ఈరన్న, శివ, గూడూరు నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల్లో భాగంగా ఈనియామకం జరిగిందని తెలిపారు. బీ.ఎస్.నవీన్ కుమార్ నియామకం ద్వారా ఆఫ్కాఫ్ మరింత బలో పేతం అవుతుందన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులకు మేలు జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మత్స్యకారుల తరుపున కూటమి ప్రభుత్వ పెద్దలకు వారు ధన్యవాదాలు తెలిపారు. చేపల వేట నిషేధం ఉన్న సమయంలో రాయలసీమ ప్రాంత బెస్త వారికి ప్రభుత్వం తరుపున భృతి చెల్లించి 90 శాతం రాయితీతో మత్స్య కారులకు సహాయక పరికరాలు అందించాలని వారు కోరారు.

## దళితుల భూములపై ఉన్న రెడ్ మార్కును తొలగించాలి



**ఆదోని, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండల పరిధిలోని కలగట్ల గ్రామ ప్రాంతంలో దళితులకు చెందిన భూములు పై ఉన్న రెడ్ మార్కును తక్షణమే తొలగించి ఆన్లైన్లో ఒరిజినల్ అడంగల్ వచ్చేలా చేయాలని సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో దళిత రైతులు ధర్నా నిర్వహించారు. రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు కార్యదర్శి మల్లికార్జున ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎంకప్ప నరసన్న జైపాల్ మాట్లాడుతూ 2002 సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం కింద దాదాపు 82 మంది దళితులకు ఎస్సీ కార్పొరేషన్ నిధులతో భూమిలేని నిరుపేద దళితు మాదిగలకు ప్రతి ఒక్కరికి ఒకటిన్నర ఎకరా చొప్పున సాగు భూమి అందించింది అన్నారు నాటినుండి రీ సర్వే చేసేంతవరకు ప్రతి మాదిగ రైతుకు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పిఎం కిసాన్ తో పాటు తదితర సంక్షేమ పథకాలు అందేవని అయితే రీ సర్వే తర్వాత అధికారుల నిర్లక్ష్యంతో దళిత మాదిగ భూములను ప్రభుత్వ భూములని తప్పుడు రికార్డులు చేసి వాటిపైన రెడ్ మార్క్ వేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు దళిత మాదిగల భూములపై ఉన్న రెడ్ మార్కును తొలగించాలని గత రెండు సంవత్సరాల నుండి ఎమ్మిగనూరు ఎమ్మార్వో కార్యాలయము ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం కర్నూల్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కార్యాలయం చుట్టూ దళిత మాదిగ రైతులు అప్పులు చేసుకుని తిరుగుతున్న అధికారులకు కనికరం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి దళిత మాదిగ భూములపై ఉన్న రెడ్ మార్కును తక్షణమే తొలగించి ఆన్లైన్లో ఆర్ఓఆర్ అడంగల్ వచ్చేలా చేసి ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పిఎం కిసాన్ పథకం అందేలా చేయాలని లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షలకు పూనుకుంటామని అందుకు సంబంధిత అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు అనంతరం ఇంచార్జ్ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ కు వినతిపత్రం అందించారు. దళిత మాదిగ రైతులు ఏసన్న యెహోవా శివ చిన్న శాంతమ్మ గుంటమ్మ సువర్ణమ్మ కర్రెమ్మ రోజమ్మ సరోజమ్మ మాణిక్యమ్మ ప్రకాష్ తోపాటు రైతులు రైతు కూలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చీకటి బతుకుల్లో వెలుగులు నింపుతున్న డాక్టర్ హేమంత్ కుమార్..!




**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** కంటి చూపు లేకపోతే లోకమంతా చీకటే. అటువంటి వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి ఆర్కే కంటి వైద్యశాల గత 20 సంవత్సరాలు గా సేవలందిస్తున్న తీరుపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ కే హేమంత్ కుమార్ ఆరోగ్య శ్రీ ద్వారా ఆపరేషన్ చేసుకున్న రోగులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 20సంవత్సరాల కాలంలో దాదాపు 15000 వేల ఆపరేషన్లు విజయవంతంగా చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో భాగంగా ఆరోగ్యశ్రీ వచ్చిన తర్వాత దాదాపు 800 కు పైగా ఉచిత కంటి ఆపరేషన్లు చేశామని అన్నారు. ఇందులో భాగంగా ఆరోగ్యశ్రీ కంటి క్యాంపులో ఆపరేషన్ చేయించుకున్న పెద్దకడుబూరు , మాధవరం గ్రామాలకు సంబంధించి 83 మంది రోగులకు 20వ వార్షికోత్సవ సందర్భంగా కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీ రాకముందు గతంలో కూడా ఎంతోమంది అనాధలకు నిరుపేదలకు కంటి ఆపరేషన్లు చేసి సేవలందించడం జరిగిందన్నారు. ముందు రోజులలో కూడా సేవా కార్యక్రమాలలో ఎప్పుడు ముందుంటామని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. భాగంగా టిడిపి నాయకులు రమాకాంత్ రెడ్డి మరియు ప్రముఖ న్యాయవాది మజిరల్ హక్‌లు మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు చూపు నివ్వడంలో నిరుపేదలను ఆదుకోవడంలో డాక్టర్ హేమంత్ కుమార్ ముందుంటారని ఆయన సేవలో మరువ రానివని ప్రేమ, సేవా ,త్యాగం మధ్యలో నేర్చుకునేటివి కాదని ఎన్నో సంవత్సరాలుగా ప్రజలలో గుర్తింపు పొందినవ్యక్తులుగా ఉన్నారని ఆయన సేవలు గురించి ప్రశంసించారు.ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ లిస్ట్ మాధవరం జయరాజు,మోజేష్ , విష్ణు స్వామి, పెద్దకడబూరు టిడిపి నాయకులు మల్లికార్జున, మీసేవ ఆంజనేయులు ఆర్కే హాస్పిటల్ అధినేత రాజేంద్రప్రసాద్, కమలమ్మ, అనురాధ, గీతిక ఆర్కే హాస్పిటల్ సిబ్బంది, తోపాటు ఆపరేషన్ చేయించుకున్న 83 మందిరోగులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవని కాపాడిన మహనీయుడు

**: పట్టణంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు**



**ఆత్మకూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రజల ఆత్మ గౌరవం కోసం ఉద్యమాన్ని చేపట్టి సత్యాగ్రహం పేరుతో అమరజీవి పొట్టి శ్రీరాములు దేశానికే ఆదర్శంగా నిలిచారని ఆత్మకూరు తాలూకా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బట్టు అంకన్న పేర్కొన్నారు సోమవారం నందికొట్కూరు ఆత్మకూరు వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు సందర్భంగా విద్యార్థుల చేత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బట్టు అంకన్న మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలని సంకల్పంతో దీక్ష చేపట్టి ఆత్మార్పణ చేసిన పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివి అని కొనియాడారు. తెలుగు ప్రజల అభివృద్ధి కోసం ఆయన కలలను సహకారం చేయడమే మన అందరి లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బట్టు అంకన్న విద్యార్థులకు తెలిపారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు



**ఆత్మకూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు తహసిల్దార్ కార్యాలయం నందు మండల తహసిల్దార్ రత్న రాధిక ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టాసంగా క్రిస్మస్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**: పోటీలను ప్రారంభించిన ఎస్సై నిరంజన్ రెడ్డి, టిడిపి యువనేత ఇంద్రసేనారెడ్డి**



**పెద్దకడబూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడబూరులో స్థానిక జిల్లా పరిషత్ గ్రౌండ్ నందు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని అంబేద్కర్ యూత్ నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఎస్సై నిరంజన్ రెడ్డి టిడిపి యువనేత బాపురం ఇంద్రసేనారెడ్డి లు సోమవారం ప్రారంభించారు ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మరి ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో జరిగే క్రికెట్ పోటీల వల్ల క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలు ఏర్పడతాయన్నారు. పోటీల్లో గెలిచిన జట్లకు మొదటి బహుమతి కింద 30 వేల రూపాయలను టిడిపి యువనేత బాపురం ఇంద్రసేనారెడ్డి అందిస్తుండగా రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు మాజీ క్రికెట్ ప్లేయర్స్ సమిష్టిగా 20 వేల రూపాయలు నగదును అందజేయనున్నారు వీటితోపాటు మన ఆఫ్ ది సిరీస్ ఇవ్వనున్నారు. టిడిపి నాయకులు దశరథ రాముడు నీలకంఠ రెడ్డి మబ్బు ఆంజినయ్య కటిక బాబు రాజేష్ పాల్గొన్నారు.

## శీతల గిడ్డంగి లీజుకు ఆసక్తి ఉన్నవారికి అవకాశం

**కర్నూలు అర్బన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు మంజూరు చేయబడి 40 శాతం నిర్మాణ పని పూర్తిచేసుకొన్న శీతల గిడ్డంగి బి.ఓ.టి. (బిల్డ్ ఆపరేట్ ట్రాన్స ఫర్) ప్రాతిపదికన ఆసక్తి కలిగిన శీతల గిడ్డంగి యజమానులు మరియు సంస్థలు లీజు పద్ధతిపై నిర్మాణము పూర్తి చేసుకొని నడుపుకొనుటకు గాను ఆసక్తి కలిగిన వ్యక్తులు లేదా సంస్థలు ఎక్స్‌ప్రెసెన్ ఆఫ్ ఇంటెరెస్టు (ఈవోఐ) కనపరచిన వారికి కేటాయింపు కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు (డి.పి.ఆర్.ఎస్) పంపేదామని తెలియజేయడమైనది. మరిన్ని వివరముల కోసం అన్ని పనిదినములలో మార్కెట్ కమిటీ కార్యాలయమును సంప్రదించగలరనీ మార్కెట్ కమిటీ, ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్. జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

## పాత బస్టాండును ఆక్రమించిన పండ్ల వ్యాపారులు

**: ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం.. : పట్టించుకోని పోలీసులు**



**ఆలూరు,డిసెంబరు 15,ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు పట్టణంలో పాత బస్టాండు చుట్టు పూలు పండ్ల వ్యాపారస్తులు ఆక్రమించడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగడంతో పాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్న పోలీసులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు వాపోతున్నారు. పట్టణ నడిబొడ్డున పాత బస్టాండులో ఇది బస్టాండా లేక పండ్ల మార్కెట్టా అని చర్చకొనసాగుతున్నది. కొత్తబస్టాండు కొంత దూరం ఉండడంతో చుట్టు ప్రక్కల మండలాల నుండి వచ్చే ప్రజలు పాత బస్టాండులోనే బస్సులు ఎక్కేందుకు వేచి ఉంటారు. అయితే పాత బస్టాండులో ప్రయాణికులు కూర్చోనేందుకు ఏర్పాటు చేశారు. అయితే దానిని పండ్లు పూలు వ్యాపారస్తులు ఆక్రమించడంతో బస్టాండు కనపడకుండ పోయింది. దీంతో బస్సులు రోడ్డుపై ఆపడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తిన పోలీసులు ఎలాంటి జోక్యం చేసుకోక పోవడంతో వ్యాపారస్తులు బస్టాడును పూర్తిగా ఆక్రమించారు. దీంతో బస్టాండు ఎక్కడ ఉందని వెతుక్కొనే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటి కైన సంబంధిత అధికారులు, పోలీసులు సపంధించి పాత బస్టాండు ప్రాంతాన్ని క్రమబద్దీకరించాలని అలాగేపాత బస్టాండు అని స్పష్టంగా కనిపించేలా బోర్డులు ఏరా ్పటు చేయాలని పట్టణ ప్రజలు, ప్రయాణికులు కోరారు.

# 70 ఏళ్ల నాటి అనుబంధానికి ముగింపు

**- నెలాఖరులో తొలిగేటు**
**- టీబీ డ్యాం వద్ద ఊపందుకున్న పనులు**
**- 60 అడుగుల వెడల్పు గేట్ల తయారీ పూర్తి**

**హోలహర్వి, డిసెంబరు 15, ప్రభాతవార్త;**
ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో 12.10 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది మందికి తాగునీరు అందిస్తున్న తుంగభద్ర జలాశయం 1953లో నిర్మించారు. అప్పటి నుంచి 70 ఏళ్లకు పైగా ఈ ప్రాజెక్టు గేట్లు పనిచేస్తూనే ఉన్నాయి. సాధారణంగా ఒక ప్రాజెక్టులో గేట్లు జీవితకాలం 45 ఏళ్లు మాత్రమే. తుంగభద్ర జలాశయంలో గేట్లు 70 ఏళ్లపాటు సేవలందించడం గొప్ప విషయమని రాష్ట్ర ప్రభుత్వ మెకానికల్ సలహాదారుడు కన్నయ్యనాయుడు తెలిపారు. వివరాల్లోకి వెళితే... తుంగభద్ర జలాశయం దగ్గర పాత క్రస్ట్ గేట్లను తొలగించి కొత్త గేట్లను ఏర్పాటు చేసే పనులు వేగం పుంజుకున్నాయి. డ్యాం కార్యాలయం సమీపంలోని గేటు నిర్మాణ స్థలంలో ఒక్కో గేటుకు సంబంధించి పనులు తుది దశకు చేరుతున్నాయి. గేట్ల తయారీతో పాటు పేయింటింగ్ పనులు ప్రస్తుతం ఊపందుకున్నాయి. ప్రతి క్రస్ట్ గేట్లను మూడు గిల్లటర్లు, రెండు హెడ్ బాక్సులు, 7 స్లీమ్ ప్లేట్లతో నిర్మిస్తున్నారు. ఒక్కో గేటు 60 అడుగుల వెడల్పు, 21 అడుగుల ఎత్తుతో సిద్ధమవుతున్నాయి. ఒక్కో గేటు బరువు సుమారు 49 టన్నులు ఉంటుంది. గేటు భాగాలు విడిగా ఆనకట్ట ప్రాంతానికి తరలించి అక్కడ దశలవారీగా అమర్చనున్నారు. ఆనకట్టలో గేటు ఏర్పాటు అనంతరం తుది దశ పేయింటింగ్ చేపడతారు. అదేవిధంగా నీటి మట్టానికి అనుగుణంగా గేట్లను కత్తిరించి తొలగించే పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం ఆనకట్టలో 58.42 టీఎంసీల నీరు నిల్వ ఉందని డ్యాం అధికారులు తెలిపారు. నీటిమట్టం 1618.95 అడుగుల మేర నీరు ఉంది. నీటిమట్టం 16.13 అడుగులకు చేరుకున్న వెంటనే కొత్తగేట్లు పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ఈ నెల ఆఖరికల్లా మొదటి గేటు ఏర్పాటు దాదాపు ఖాయమని, తర్వాత మిగిలిన గేట్ల పనులు వేగంగా సాగుతాయని డ్యాం అధికారులు తెలిపారు. 2026 జనవరిలో కాలువలకు నీరు బంద్ చేస్తామని తెలిపారు. అవసరాన్ని బట్టి తాగునీటి సమస్య పరిష్కారం కాలువకు నీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు. జూన్ లోపు గేట్లు ఏర్పాటు పనులు పూర్తి చేస్తామని డ్యాం అధికారులు తెలిపారు.

**- అప్పట్లో చైన్ విధానమే**
కొత్తగా నిర్మిస్తున్న ప్రాజెక్టులో రేడియల్ గేట్లు ఏర్పాటు చేస్తున్నారు. అప్పట్లో చైన్ విధానంలోనే



గేట్లు నిర్వహణ ఉండేది. సైకిల్ చైన్ లాంటి పెద్దపెద్ద చైన్లు జలాశయంలో తలుపులు ఎత్తేందుకు, దించేందుకు ఉపయోగిస్తారు. ఏడు దశాబ్దాల క్రితం నిర్మించిన తుంగభద్ర ప్రాజెక్టులో గేట్లకు ఏర్పాటు చేసిన చైన్లు మార్చాలని గతంలో ఒక అధ్యయనం తేల్చినా అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు కూడా చైన్ల సాయంతోనే నిర్వహించేలా 33 కొత్త గేట్లు ఏర్పాటు చేస్తున్నారు.



# రాష్ట్రసాధనలో పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

**- రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల, డిసెంబరు 15, ప్రభాతవార్త, ప్రతినిధి:**
తెలుగు ప్రజలందరికి ప్రత్యేకరాష్ట్రం ఉండాలనే ధృడసంకల్పంతో సుదీర్ఘ పోరాటం చేసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం పట్టణంలోని సంజీవనగర్ గేట్ నందు నిర్వహించిన పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారిలు కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర ్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుప్రజల అకాంక్షను నేరవేరే ్చందుకు ప్రత్యేక రాష్ట్రసాధన కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. స్వార్థం లేదని సేవాభావంతో, దేశభక్తితో ఆయన చేసిన త్యాగం నేటి తరాలకు ఆదర్శమని తెలిపారు. పొట్టి శ్రీరాములు కేవలం ఆంధ్రరాష్ట్రం కోసమే కాకుండా దేశంలోని భాషా ప్రముక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ఆత్మార్పణతో నాందిపలికారన్నారు.



పొట్టిశ్రీరాములు దీక్ష, త్యాగాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం స్పందించి తెలుగు మాట్లాడే ప్రజల కోసం దేశంలో తొలి ప్రయుక్తరాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చిందని మంత్రి వివరించారు. ఈచారిత్రక సంఘటన దేశవ్యాప్తంగా ఇతర భాషా సమూహాలకు కూడ స్ఫూర్తినిచ్చి రాష్ట్రాల పునర్విభజనకు దారితీసిందన్నారు. జిల్లా కలెక్టర జి రాజకుమారి మాట్లాడుతూ అహింసా సేవా సత్యం, సామాజిక న్యాయం వంటి విలువలతో ఆమరణ నిరాహారదీక్ష చేసి రాష్ట్రసాధన కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన త్యాగఫలితంగా 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. వారి పోరాట స్ఫూర్తిని ప్రతిఒక్కరు తమ జీవితంలో అన్వయించుకొని ఉన్నత లక్ష్యాల సాధనకు కృషిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, తహశీల్దార్ శ్రీవాణి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరును జిల్లా గా ప్రకటించాలి

**: సమతా సైనికు దళ్ అధికారి ప్రతినిధి సి రంగయ్య డిమాండ్**



**ఎమ్మిగనూరు రూరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త :**
ఎమ్మిగనూరు ను జిల్లాగా ప్రకటించాలని సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.సోమవారం ఈ సందర్భంగా సమతా సైనిక సైనిక్ దళ్ అధికార ప్రతినిధి సి రంగయ్య విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మిగనూరు ను జిల్లాగా ప్రకటిస్తే ,విశాలమైన వాతావరణము, వాటర్, ప్రభుత్వ భూమి, అన్ని వసతులు కు,సౌకర్యాలు, నిలయంగా ఉన్నాయని కాబ్బటి ఇక్కడ ప్రజలు ఎమ్మిగనూరు ను జిల్లాగా చేస్తే బాగుంటుందని, ప్రజలు, విద్యార్థినీ,విద్యార్థులు నాయకులు, అధికారులు, మేధావులు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. త్వరలో నారా లోకేష్ బాబును కూడా కలుస్తామని ఆయన తెలియజేశారు ఆదోని జిల్లా చేస్తే త్రాగనీరు,భూమి, మరి ఇతర వసతులు కు ఇబ్బందిగా ఉంటుందని ఇక్కడైతే విశాలంగా ఉందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య,నందవరం మండల అధ్యక్షులు కాసిం వలి, సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్, తెదేపా నాయకులు, సమతా సైనిక్ దళ్ నాయకులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళీలు అర్పించిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు,డిసెంబరు 15,ప్రభాతవార్త:**
అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి పురస్కారించుకొని నియోజక వర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ఆయనప చేసిన త్యాగం మరువలేనిదని కొనియాడారు.
**ఫించన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చెక్కులను శాసనసభ్యులు గిత్తా జయసూర్య లబ్దిదారులైన పట్టణంలోని మురళీకృష్ణకు రూ.4 లక్షలు, కేశవ కు రూ.75 వేలు, ఎస్.కుమారి రూ.45046ల చెక్కులను అందజేశారు. సి.ఎం.సహాయ నిధిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఆయన సూచించారు. అనంతరం రెవిన్యూ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమములో తహాసిల్దార్ బి.శ్రీనువాసులు, ఎంపిడివో సుబ్రమణ్యం శర్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మియావాకి వనసంరక్షణ విజయవంతం

**: నన్నూరు సమీపంలో 14 వేల మొక్కలు**

**కర్నూలు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**



సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా మియావాకి వనసం రక్షణ రెండో దశ కార్యక్రమాన్ని నన్నూరు సమీపంలో విజయ వంతంగా నిర్వహించి నట్లు అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ విజయకుమార్ తెలిపారు. ఆర్ఈపీఎల్ సంస్థ, మేకింగ్ ది డిఫరెన్స్ (ఎమ్టిడి) ఎన్జీఓతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ రెండో దశ కార్యక్రమంలో భాగంగా సుమారు 14,000 మొక్కలను నాటినట్లు ఆయన వివరించారు. పచ్చదనం పెంపొందించడం, జీవ వైవిధ్యాన్ని సంరక్షించడం లక్ష్యంగా మియావాకి విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. మొక్కలు ఆక్సిజన్ ఉత్పత్తి, కార్బన్ దయాక్సైడ్ శోషణ, గాలి మరియు శబ్ద కాలుష్య నియంత్రణ, భూగర్భ జలాల సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. మియావాకి విధానంలో నాటిన మొక్కలు తక్కువ కాలంలోనే ఘనమైన అడవిగా మారి పక్షులు, సీతాకోకచిలుకలు, చిన్న జీవులను ఆకర్షించడం ద్వారా జీవ వైవిధ్యాన్ని పెంచుతాయని వివరించారు. ఆర్ఈపీఎల్ పీహెచ్ మదన్ మోహన్ వంగర మాట్లాడుతూ, మియావాకి వనసంరక్షణ విధానం పట్టణాలు మరియు రహదారి పరిసర ప్రాంతాల్లో తక్కువ స్థలంలో వేగంగా ఎక్కువ పచ్చదనాన్ని సృష్టించే ప్రభావవంతమైన విధానమని తెలిపారు. మొదటి దశలో నాటిన మియావాకి వనం విజయవంతంగా పెరిగిన ప్రాంతాన్ని విద్యార్థులకు చూపించి, ఈ విధానం ద్వారా పర్యావరణ పరిరక్షణ ఎలా సాధ్యమవుతుందో ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. అనంతరం ఆర్ఈపీఎల్ సిబ్బంది, అశోక మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు, నన్నూరు జెడ్పీ హై స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్టిడీ వ్యవస్థాపకులు దీపక్ విశ్వకర్మ, జెడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, అశోక మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై అంగన్వాడీలు దృష్టి పెట్టాలి

**: అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లకు శాంసంగ్ 5జి ఫోన్ల పంపిణీ**
**: కిచెన్ గార్డెన్లు, మెనూ ప్రకారం పోషకాహారం అమలు చేయాలి**

**కర్నూలు, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**
అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్లో ప్రభుత్వం అందించిన శాంసంగ్ 5జి సెల్ఫోన్లను అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లకు పంపిణీ చేశారు. జిల్లాలోని 1,886 మంది అంగన్వాడీ టీచర్లు, 73 మంది సూపర్వైజర్లు, బ్లాక్ స్థాయిలోని 9 మంది కోఆర్డినేటర్లకు ఈ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల పోషణ, ఆరోగ్యం మెరుగుపడేలా నిరంతరం పనిచేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో స్థలం ఉన్న చోట కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసి ఆకు కూరలు పండించి పిల్లలకు అందించే భోజనంలో వినియోగించాలన్నారు. కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. తీవ్రమైన మరియు మితమైన పోషకాహార లోపం గల పిల్లలను గుర్తించే విధానం, వారి ఆరోగ్య సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి



తెలుసుకున్నారు. పిల్లలకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, వారి పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పిల్లల ఎత్తులు, బరువులు క్రమం తప్పకుండా కొలిచి సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ విజయ, సీడీపీవోలు అనురాధ, రాజేశ్వరి, సూపర్వైజర్ అనూష, కోఆర్డినేటర్ బాలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ప్రేమ.. శాంతి.. కరుణ సమ్మిళితం.. క్రిస్మస్ పండుగ

**: జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ ముందస్తు శుభాకాంక్షలు**
**: రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి.భరత్.**

**కర్నూలుసిటీ, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**
ప్రేమ, శాంతి, కరుణ సమ్మిళితం క్రిస్మస్ పండుగ అని, క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు ముందస్తు శుభాకాంక్షలు.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టి.జి.భరత్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "క్రిస్మస్" పండుగ సందర్భంగా మైనార్టీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "హైటి" కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ డిసెంబర్ నెలలో ప్రపంచవ్యాప్తంగా జరిగే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని, క్రిస్మస్ అనే పండుగ ఒక మతానికి సంబంధించిన పండుగ కాదని, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగ అన్నారు.. పరస్పరం ప్రేమతో, శాంతి తో నడుచుకోవాలన్న ఏసుక్రీస్తు బోధనలను పాటించాలని మంత్రి సూచించారు. కర్నూలు జిల్లాలో 129 పాస్టర్ లకు 7 నెలల గౌరవ వేతనాన్ని 45,15, 000/ లను ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు.. జిల్లాలో 182 లక్షల రూపాయల విలువ చేసే చర్చి కి సంబంధించిన ప్రతిపాదనలు జిల్లా నుండి పంపడం జరిగిందన్నారు.. నగరంలో బీసీ, కాపు భవనాలకు ,



మైనారిటీకి సంబంధించిన యూనివర్సిటీ కి తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందని, అదే విధంగా నగరంలో క్రైస్తవులకు ఏ పని చేస్తే బాగుంటుందనే దాని మీద క్రైస్తవ సోదరులు చర్చించి తన దృష్టికి తీసుకొని వచ్చినట్లయితే అందుకు తగిన సహాయ సహకారాలు అందిస్తానన్నారు..జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ ఏసుప్రభు జీవితమే మానవాళికి ఒక సందేశం అన్నారు. ఎదుటివారిని ఎలా ప్రేమించాలి, సాటివారి పట్ల ఎలాంటి కరుణ కలిగి ఉండాలి అనే విషయాలను ప్రభువు బోధనల ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతరులతో సమన్వయంగా ఎలా జీవించాలి, సమాజంలో సహాయం అవసరమైన వారికి ఎలా సహాయం చేయాలి వంటి విలువలు ఏసుప్రభు జీవితంలో స్పష్టంగా కనిపిస్తాయన్నారు. ఇవన్నీ ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో ఆచరించాల్సిన విషయాలన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా అందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు... జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ ప్రజలు అందరికీ సమాన హక్కులు ఉన్నాయన్నారు.. యేసుప్రభువు బోధనలు ప్రేమ, కరుణ, సేవ భావనతో నిండి ఉన్నాయని, వాటిని ప్రతి ఒక్కరు తమ జీవితంలో ఆచరించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు అనేక ప్రభుత్వ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు..అనంతరం క్యాండిల్ లైట్ సర్వీస్ మంత్రి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు..కార్యక్రమంలో బొందిల్ల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, హజ్ కమిటీ మెంబర్ మన్సూర్ అలీ ఖాన్, మైనారిటీ సంక్షేమ అధికారి సబీహ పర్వీన్, క్రైస్తవ మత పెద్దలు, సీనియర్ పాస్టర్లు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు..



# ఒత్తిడిని జయించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి



**నంద్యాల, డిశంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి**
విద్యార్థుల్లో అత్మహత్యల ప్రభావాన్ని తగ్గించి మానసిక ఒత్తిడిని జయించేలా తీర్చిదిదేందుకు అన్ని శాఖలు సమర్దవంతముగా కృషి చేయాలని కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. సోమవారము కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్సు హాలుల్లో ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థుల మానసిక అరోగ్య సమస్యలు మరియు అత్మహత్యల నివారనకు సంబందించి సుప్రింకోర్టు జారీ చేసిన అదేశాల మేరకు జిల్లా స్థాయి పర్యవృక్షణ కమిటి (గడిఎల్ఎంసి) ఏర్పాటు అంశముపై సమీక్ష సమవేషము నిర్వహించారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ సుప్రింకోర్టు అదేశాల ప్రకరాము ఉన్నత విద్యాసంస్థలల్లో విద్యాఢ్థల మానసిక అరోగ్య సమస్యలను గుర్తించి అత్మహత్యలను నివారించేందుకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటిని ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. ఈ కమిటి ద్వారా విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి స్థాయిని అంచనా వేయడములో ఉపద్యాయులు తల్లిదండ్రులు,స్నేహితులు అందించాల్సిన మద్దత్తు ఎంతో కీలకమని అన్నారు. ప్రతి కళాశాలల్లో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడానికి కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి అవరరమైన సహాయాన్ని అందించాలన్నారు. అదే విదముగా క్యాంపస్ల్లో ర్యాగింగ్ వంటి ఘటనలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు యస్పి యుగందర్బాబు మాట్లాడుతూ విద్యార్థుల్లోపోరాట స్ఫూర్తి పెంపొందిచాల్సిన అవసరము ఉందన్నారు. చదువుతో పాటు మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడలు మరియు సాహపాత్యకార్యకలాపాలవైపు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.తల్లిదండ్రులు పిల్లలపై అదిక వత్తిడి పెట్టకుండా వారికి నచ్చిన రంగాల్లో ప్రతిభ కనబర్యేందుకు ప్రోత్సాహం అందించాలన్నారు.

# గురుకుల విద్యాలయాన్ని ఎమ్మెల్యే అకస్మిక తనిఖీ



**ఆళ్లగడ్డ, డిసెంబరు 15, ప్రభాతవార్త, ః**
ఆళ్లగడ్డ పట్టణ పరిధిలోని పడకండ్ల గురుకుల విద్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అకస్మికంగా తనిఖీచేశారు. ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ భోజనశాలను, హాస్టల్ను పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని భోజనం విషయంలో ఏదైనా నాణ్యత లోపం కనబడితే ఊరుకునేది లేదన్నారు. పిల్లలు భోజనం తినడానికి డైనింగ్ హాల్ చిన్నగా ఉందని 600 మందికి సరిపోవడం లేదని ఈవిషయం మంత్రి నారా లోకేష్తో మాట్లాడి డైనింగ్ హాల్ పెద్దగా నిర్మించేందుకు కృషిచేస్తానన్నారు. అలాగే పిల్లలకు తాగునీటి కొరకు ఆర్ఓ ప్లాంటు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం ల్యాబ్, స్కూల్ టీచింగ్ రూంలను తనిఖీచేసి పిల్లలతో మాట్లాడారు. పిల్లలు స్కూల్ గేమ్స్పై చాల మక్కువగా ఉన్నారని చెస్, రబ్బీ గేమ్లను సెమిఫైనల్ వరకు వెళ్లినవారందరికి మా నుంచి సహాయ సహకారాలు ఉంటాయని ఆమె తెలిపారు. అనంతరం గురుకుల విద్యాలయ యాజమాన్యం ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ చేతులమీదుగా గులాబి మొక్కలను నాటించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ పిరదౌస్, ఎంపీడివో నూర్ జహాన్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హాక్కులను కాపాడాలి

**- మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి**

**నందికొట్కూరు,డిసెంబరు 15,ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హాక్కులను కాపాడాలని నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హాక్కులను కాలరాస్తూ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నదని ఆయన ఆగ్రహాం వ్యక్తం చేస్తూ ప్రజాస్వామ్య హాక్కులను కాపాడుతు అంబేద్కర్ ఆశయాలను గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విధానాలను కేంద్రం కాలరాస్తుందనేందుకు నిదర్శనం చత్తీస్గడ్ మావోయిస్టు అగ్రనేత హిడ్మాన్ను బిజెపి బూటకపు ఎన్కౌంటర్ అని స్పష్టమవుతుందని ఆయన ప్రభుత్వ విధానాలను ఖండించారు. ఛత్తీగడ్ అడవుల్లో ఉన్న విలువైన ఖనిజ సంపదను బిజెపి ప్రభుత్వం కొల్లగొట్టేందుకు కుట్ర పన్నిందని అందులో భాగంగానే మావోయిస్టు అగ్రనేత హిడ్మాను మల్లాపురం అడవులల్లో భూటకపు ఎన్కౌంటర్ చేశారని తద్వారా ఖనిజ సంపదను లూటి చేసేందుకు బిజెపి ప్రభుత్వం సమయాత్తంచేస్తుందన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలు దళితులు, ఆదివాసుల హాక్కులను కాలరాయడం దారుణమని ఆయన విమర్శించారు.

# గూడ్స్ రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

**- కేసు నమోదు చేసిన రైలే ్వ పోలీసులు**

**మంత్రాలయం, డిసెంబరు 15, ప్రభాతవార్త;**



మంత్రాలయం మండల పరిధిలోని తుంగభద్ర రైలే ్వస్టేషన్లో ఓ వ్యక్తి గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైలే ్వ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కోసిగి పట్టణానికి చెందిన గోసులదొడ్డి రమేష్(45) అనే వ్యక్తి రాత్రి సమయంలో తుంగభద్ర రైలే ్వస్టేషన్లో ఓ గూడ్స్ రైలు వెళ్తుండగా గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. వ్యక్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైలే ్వ పోలీసులు తెలిపారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.. డిసెంబర్ 18 న ఆందోళనలు



**: సిపిఐ జిల్లా కార్యదర్శి.. బి.గిడ్డయ్య..**

**కర్నూలు డిసెంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి :**
కర్నూలు. రాష్ట్ర ప్రభుత్వం పి పి పి విధానము ద్వారా 12 మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయడం దారుణమని తక్షణమే జీ.వో 590 ను రద్దు చేసి ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ డిసెంబర్ 18 న సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు కర్నూలు జిల్లాలో ఆదోని మెడికల్ కాలేజీ దగ్గర, కర్నూలు కలెక్టర్ ఆఫీస్ ముందు, పత్తికొండ ఆర్డిఓ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తెలియజేస్తూ, గత ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కళాశాల మంజూరయ్యాయని ఐదు కళాశాలలో అడ్మిషన్లు జరిగాయని,మిగిలిన 12 కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తికానందున ప్రారంభం కాలేదని, పూర్తిచేసిన 5 మెడికల్ కాలేజీలలో గత ప్రభుత్వం సెల్ఫ్ ఫైనాన్స్ ద్వారా సగం సీట్లను భర్తీ చేయాలని, అమ్ముకోవచ్చని నిర్ణయించినప్పుడు వామపక్ష పార్టీలు, మేధావులు,విద్యార్థి, యువజన సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయని, ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు కూడా వ్యతిరేకించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణాలు పూర్తి చేసి పేద సామాన్య విద్యార్థులకు చదువుకోవడానికి అవకాశం కల్పించాల్సింది పోయి పి పి పి విధానం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పి అన్యాయం చేస్తున్నారని ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీలు, అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు వైద్య విద్యను దూరం చేయడమేనని, ప్రైవేటీకరణ చేయడం వలన పేద సామాన్య కుటుంబాల విద్యార్థులు వైద్య విద్య చదివే పరిస్థితి లేదని తక్షణమే ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకొని మెడికల్ కళాశాల లను ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ డిసెంబర్ 18 న జిల్లాలో జరుగు ఆందోళనలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు.

# సి ఐ శ్రీరాం బదిలీ .

**ఆదోని క్రైమ్ డిసెంబర్ 15 ప్రభాతవార్త :**



ఆదోని వన్ టౌన్ సిఐ శ్రీరామ్ బదిలీ, ప్రొద్దుటూర్ కు బదిలీ అయిన సిఐ శ్రీరామ్ త్వరలో మున్సిపల్ పంచాయతీ ఎన్నికల నగారా మోగే వేళలో, ఎన్నికల నిబంధనల ప్రకారం ఉమ్మడి జిల్లా వాసి కాబట్టే ఇక్కడ విధులు నిర్వహించకుండదని నిబంధనలు ప్రకారమే బదిలీ అయినట్టు తెలుస్తోంది